# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి పువ్వాడ

నేటి వరకు మొత్తం 5263 చెక్కులు పంపిణీ




9లో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

బుధవారం 23, ఆగస్టు 2023 | 16 పేజీలు

- తుమ్మల అనుచరుల ఒత్తిడి
- బీఆర్ఎస్ ను వీడాలని తీర్మానం
- చర్చనీయాంశంగా తుమ్మల అనుచరుల భేటీ
- ఖమ్మంలో వేడెక్కిన రాజకీయాలు
- తుమ్మలకు కాంగ్రెస్, బీజేపీల ఆహ్వానాలు

# బీఆర్ఎస్‌కు బై బై





సోమవారం బీఆర్ఎస్ అధిష్టానం ప్రకటించిన జాబితాలో సీనియర్ నేత తుమ్మల నాగేశ్వరరావుకు చోటు కల్పించకపోవడం పై ఆయన అనుచరులు భగ్గుమంటున్నారు. పార్టీని వీడాలని ఆయనపై తీవ్ర వత్తిడి పెంచుతున్నారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలంలోని సత్యనారాయణపురంలో గల ఓ ఫంక్షన్ హాల్లో పాలేరు నియోజకవర్గానికి చెందిన నాలుగు మండలాలకు చెందిన తుమ్మల నాగేశ్వరరావు ముఖ్యఅనుచరులు భేటీ కావడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ప్రధానంగా పాలేరులో మాజీ మంత్రి తుమ్మలకు సీటు కేటాయించకపోవడంపై చర్చ నడిచినట్లుగా సమాచారం.

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం

2లో...

# కారెక్కిన 'చిన్ని' కమలానికి గుడ్‌బై

- బీజేపీకి రాజీనామా చేస్తున్నట్లు బహిరంగ ప్రకటన
- విలేఖరుల సమావేశంలో కోనేరు సత్యనారాయణ






కొత్తగూడెం, ప్రభాతవార్త : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రెక్కలు రాలిన పక్షిలా కమలం పార్టీ తయారైంది. అమిత్‌షా రాకముందు జిల్లా బీజేపీ అధ్యక్షుడు పార్టీ మార్పు బీజేపీ పార్టీ సంస్థాగతంగా బలం లేకున్నా నాయకుల్లో మాత్రం వర్గపోరు ఉండటంతోనే ఆయన పార్టీ మారినట్లు తెలుస్తోంది. త్వరలోనే జిల్లాలో మరికొందరు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకోనున్నారు. నాయకుల వర్గ పోరుతో వారి కార్యకర్తలు అయోమయంలో పడ్డారు.

2లో...

## ఉమ్మడి జిల్లాను కేసీఆర్

# రాజకీయ అష్టదిగ్బంధనం

- ఖమ్మం జిల్లాను స్వయంగా పర్యవేక్షిస్తున్న సీఎం
- పార్టీ ఎమ్మెల్యేలపై అనేక ఆరోపణలు ఉన్న లెక్కచేయని మొండివైఖరి
- ఒకే దెబ్బలో కమ్యూనిస్టులకు, బీజేపీకి అంతుచిక్కని వైనం
- ప్రతిపక్షాల కొట్లాటలో ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలి



కొత్తగూడెం, ప్రభాతవార్త: "గత ఎన్నికల్లో జరిగిన అనుభవాలు... ఎదుర్కొన్న పరిణామాలు... అనుకున్న రీతిలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ గెలవలేకపోయింది... ప్రస్తుతం సిట్టింగ్ ఎమ్మెల్యేలుగా ఉన్నవారంతా గులాబీ గూటికి చేరిన వారే. వేరే పార్టీలో పోటీ చేసి గెలిచి కారెక్కిన వారే... అయితే ఈసారి జరిగే ఎన్నికలను మరింత ప్రతిష్టగా భావించి ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయాలపై సీఎం కేసీఆర్ ప్రత్యేక నజర్ వేసినట్లు తెలుస్తోంది... అసలు ఎవరికీ అంతుచిక్కని విధంగా ఆయన ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ ప్రత్యర్థి ఊహలకు, అంచనాలకు అందని రీతిలో పావులు కదుపుతూ ఖచ్చితంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పది స్థానాలను బీఆర్ఎస్ ఖాతాలో వేసేందుకు ప్రత్యేక కార్యాచరణే సిద్దమవుతున్నట్లు అవగతమవుతోంది.

2లో...

## రాబయే సార్వత్రిక ఎన్నికలకు

# కట్టుదిట్టమైన నిఘా

- మావోయిస్టుల కదలికలపై అనుక్షణం అప్రమత్తం
- ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కసరత్తులు
- ప్రత్యేక సమావేశమై ప్రణాళిక సిద్ధం చేసిన అంతర్‌రాష్ట్ర జిల్లా బాస్‌లు



భద్రాద్రికొత్తగూడెం, ప్రభాతవార్త ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రంలో రాబోయే సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ఒక ప్రత్యేక ప్రణాళికను రూపొందించడానికి మంగళవారం భద్రాద్రికొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాకలోని ఐటీసీ గెస్ట్‌హౌస్ నందు మూడు రాష్ట్రాల సరిహద్దు జిల్లాల ఉన్నతాధికారులు సమావేశమయ్యారు. మూడు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మావోయిస్టుల కదలికలపై ప్రత్యేక నిఘా, ఎన్నికల సమయంలో మద్యం, నగదు సరఫరా నియంత్రణ కొరకు చేపట్టాల్సిన చర్యల గురించి చర్చించారు.

2లో...

# బీఆర్ఎస్ కు బై బై

మొదటి పేజీ తరువాయి

సీఎం కేసీఆర్ ఆహ్వానం మేరకే టిఆర్ఎస్ పార్టీలో చేరి పార్టీకి విధేయుడుగా ఉన్నప్పటికీ ఈ విధంగా వ్యవహరించడాన్ని ఆయన అనుచరులు జీర్ణించుకోలేక పోతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో తుమ్మల నాగేశ్వరరావు ఓటమికి తమ కత్తులు తమనే గుచ్చుకొని నష్టం చేశాయని స్వయంగా కేసీఆర్ చెప్పి ఇప్పుడు మోసం చేయడంపై మండిపడుతున్నారు. తప్పకుండా పాలేరులో తుమ్మల ఎమ్మెల్యేగా పోటీ చేయాల్సిందేనని పట్టుబడుతున్నారు. మరోమారు జిల్లాలోని తుమ్మల అభిమానులు అందరూ కలిసి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని కూడా తీర్మానం చేయడం చర్చానీయాంశంగా మారింది. తమకు బీఆర్ఎస్ చేసిన మోసానికి గాను తక్షణమే ఆ పార్టీని వీడి రాజకీయ నిర్ణయం తీసుకోవాలని తుమ్మలను కోరాలని కూడా తీర్మానించారు. ప్రస్తుతం తుమ్మల నాగేశ్వరరావు హైదరాబాదులోని ఆయన నివాసంలో ఉండటంతో అనుచరుల నిర్ణయాన్ని ఆయనకు ఇప్పటికే తెలియజేసినట్లు తెలుస్తోంది. అదలా ఉండగా తుమ్మల అనుచరుల ప్రత్యేక భేటీ నేపద్యంలో మంత్రి హరీష్ రావు తుమ్మల తో మాట్లాడినట్లు సమాచారం. కాగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రాజకీయ చాణక్యుడుగా పేరున్న తుమ్మల కు ఇప్పటికే కాంగ్రెస్, బీజేపీల నుండి ఆహ్వానాలు అందాయి. అయితే కాంగ్రెస్ వైపే తుమ్మల మొగ్గుచూపే అవకాశాలు ఉన్నప్పటికీ పాలేరు



స్థానాన్ని వైఎస్ షర్మిల కోరుతుండటం.. కాంగ్రెస్ లో తన పార్టీని విలీనం చేసే దిశగా చర్చలు జరుగుతున్న నేపథ్యంలో తుమ్మల ప్రస్తుతం వేచి చూసే ధోరణిలోనే ఉన్నారు. పాలేరు సీటు విషయమై కాంగ్రెస్ క్లారిటీ ఇస్తే ఆయన ఆ పార్టీ గూటికి చేరే అవకాశాలు లేకపోలేదు. అదలాఉండగా బీఆర్ఎస్ జాతీయ పార్టీగా మారిన నేపథ్యంలో తుమ్మల వంటి సీనియర్ నేతల సేవలను వినియోగించుకోవడానికి గాను ఖమ్మం పార్లమెంట్ స్థానాన్ని కేటాయిస్తామని కూడా బీఆర్ఎస్ పెద్దలు తుమ్మలతో చర్చలు జరుపుతున్నట్లు కూడా ప్రచారం జరుగుతోంది. ఈ విషయంలో తుమ్మల మౌనం వీడితే తప్ప ఈ రాజకీయ గందరగోళానికి తెరపడే సూచనలు కనిపించడం లేదు.

# కారెక్కిన 'చిన్ని' కమలానికి గుడ్‌బై



మొదటి పేజీ తరువాయి

తెలంగాణ రాష్ట్రంలో అమీత్‌షా సభకు ముందు బీజేపీకి షాక్ తగిలింది. ఆ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీజేపీ అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ అలియాస్ చిన్ని తన పదవికి, ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ మేరకు సీఎం కేసీఆర్, ఎమ్మెల్సీ కవితలను హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. తన తండ్రి దివంగత కోనేరు నాగేశ్వరరావు సుధీర్ఘకాలం ఎమ్మెల్యేగా టీడీపీ తరపున సేవలు అందించారని అన్నారు. అయితే కొత్తగూడెం నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు గెలుపు కోసం కృషి చేయాలని చిన్నిని సీఎం కేసీఆర్, ఎమ్మెల్సీ కవితలు కోరినట్లు తెలుస్తోంది.

# రాబోయే సార్వత్రిక ఎన్నికలకు కట్టుదిట్టమైన నిఘా

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో ప్రవేశ, నిష్క్రమణ మార్గాలలో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి పకడ్బందీగా తనిఖీలు చేపట్టేలా నిర్ణయాలు తీసుకున్నారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల రవాణా నియంత్రణకు ప్రత్యేకనిఘా ఏర్పాటు చేసి నేరస్తులపై కఠిన చర్యలు తీసుకునే విధంగా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ సమావేశంలో భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల, సుకుమా జిల్లా కలెక్టర్ హరీష్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ డా.వినీత్ .జీ, ములుగు జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, జయశంకర్ భూపాలపల్లి ఎస్పి పీ.కరుణాకర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ తుహింసిన్హా భద్రాచలం ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్, తదితర అధికారులు పాల్గొన్నారు.

# రాజకీయ అష్టదిగ్బంధనం

మొదటి పేజీ తరువాయి

ఈ నేపద్యంలో రాజకీయ మార్పులు ఎన్నో చోటు చేసుకుంటున్నాయి... అసలు ఈ విధంగా రాజకీయ సమీకరణలు జరుగుతాయని ఎవరూ ఊహించి ఉండరు. అయితే గతంలో బీఆర్ఎస్ నుంచి పోటీ చేసిన వారు గెలవకపోవడంతో వారిని పక్కన పెట్టి సిట్టింగ్ ఉన్న వారినే మరలా టిక్కెట్లు ఇచ్చారు. ఇలా సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టిక్కెట్లు ఇస్తారని కూడా ఎవరూ అనుకొని ఉండరు. అలా సీఎం కేసీఆర్ అందరిని ఏమార్చి మసిపూసి మారేడు కాయను చేసిన విధంగా ఒక్కసారిగా రాజకీయ మలుపు తిప్పేశారు. తన మాస్టర్ మైండ్‌తో ఓ మాస్టర్ ప్లాన్ వేసి అదే ఆలోచనతో మరోసారి గెలిచి ఖచ్చితంగా హ్యాట్రిక్ కొట్టాలనే ఉద్దేశంతోనే ఉన్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్‌లో ఇన్ని సంవత్సరాలు ఉండి గెలిచి ప్రస్తుతం తమకు సముచిత గౌరవం దక్కడం లేదంటూ పార్టీపై దుమ్మెత్తి పోసి వేరే పార్టీ కండువాలు కప్పుకున్న నాయకులు, బీఆర్ఎస్‌ను కాదని పోయిన వారికి రాజకీయ సమాధులు కట్టేందుకు పునాదులు వేసే విధంగా వ్యూహ రచన జరుగుతున్నట్లు పలువురు చెప్పుకుంటున్నారు. అయితే ప్రస్తుతం ఉన్న టిక్కెట్లు పొందిన వారిపై కూడా మూడో కన్ను వేసినట్లు చెప్పకనే చెప్పవచ్చు. గత ఎన్నికల్లో వేరే గుర్తుతో పోటీ చేసి గెలిచి గులాబీ గూటికి చేరిన వారు మరలా ఈసారి కూడా తోక జాడించే అవకాశం ఉన్నట్లు పవనాలు వీచడంతో చాలా పకడ్బందీగానే బీఆర్ఎస్ ఎన్నికల బరిలో దిగేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఏ పార్టీ కూడా ఇప్పటి వరకు ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థుల జాబితాను ఖరారు చేయకముందే సీఎం కేసీఆర్ అన్ని స్థానాలకు ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించి అందరికీ చెక్ పెట్టేశారు. పార్టీని వీడిన వారు సైతం మరలా పార్టీలో వచ్చేలాగా, బీఆర్ఎస్‌ను వీడితే తమకు ఏ పార్టీలోకూడా సముచిత గౌరవం ఉండదని భావించేలాగా ఆయన ప్రత్యేక వ్యూహాలు రచిస్తున్నట్లు తెలుస్తోంది. ఇతర పార్టీల్లో టిక్కెట్లు రాని బడా నాయకులు, సముచిత గౌరవం దక్కని మందిమార్బలం, భారీ క్యాడర్ ఉన్న వారందరినీ గులాబీ గూటికి చేర్చుకుంటూ వారి క్యాడర్‌ను సైతం రాబోయే ఎన్నికల్లో తమ గెలుపునకు తోడవుతుందని, అదే విధంగా పార్టీలో తమను నమ్మి చేరిన వారికి ఏదో ఒక పదవిని ఇస్తామని ఆశ చూపించి మరీ బీఆర్ఎస్ బలగాన్ని పెంచుకుంటున్నట్లు స్పష్టమవుతోంది.

– ఈసారి ఎన్నికల విషయంలో ఖమ్మం జిల్లాను స్వయంగా పర్యవేక్షిస్తున్న సీఎం

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటి సారి బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన సమయంలో కేవలం కొత్తగూడెం ఎమ్మెల్యే స్థానం మాత్రం గులాబీ నుంచి గెలిచింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కేవలం కొత్తగూడెం ఎమ్మెల్యే స్థానం మాత్రమే టీఆర్ఎస్ ఖాతాలో చేరింది. మిగిలిన 9 స్థానాలు ఇతర పార్టీలే కైవసం చేసుకున్నాయి. అయితే రెండోసారి జరిగిన ఎన్నికల్లో కేవలం ఖమ్మం స్థానం మాత్రమే టీఆర్ఎస్‌కు వచ్చింది... కొత్తగూడెంలో ప్రజలు బీఆర్ఎస్‌కు కాకుండా హస్తం పార్టీకి పట్టం కట్టారు... అయితే రెండు సార్లు బీఆర్ఎస్ అధికారం చేపట్టినా కానీ ఆశించిన స్థాయిలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ స్థానాలు గెలుచుకోలేకపోయింది. దీంతో మూడోసారి ఖచ్చితంగా పదికి పది స్థానాలు టీఆర్ఎస్ కైవసం చేసుకోవాలనే ఉద్దేశంతోనే సీఎం కేసీఆర్ స్వయంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాను పర్యవేక్షిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే బీఆర్ఎస్ నుంచి వీడిపోయి కాంగ్రెస్ గూటికి చేరిన మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన చేరిక సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ నుంచి ఒక్క ఎమ్మెల్యే కూడా గెలిచి అసెంబ్లీ మెట్లు ఎక్కరని, బీఆర్ఎస్‌ను చిత్తుగా ఓడిస్తానని, ఒక్క స్థానం కూడా గెలుచుకోదంటూ చేసిన సవాల్‌ను పెద్ద సార్ సీరియస్‌గా తీసుకున్నట్లున్నారు... అందుకే ఉమ్మడి జిల్లాపై పెద్దసార్ దృష్టి సారిస్తున్నారు. బీఆర్ఎస్‌ను వీడిన వారు బయటికి పోయి ఇతర పార్టీలో చేరినా సరే వారికి రాజకీయంగా ఎలాంటి భవిష్యత్తు ఉండకుండా ఉండేందుకు, వారికి రాజకీయ సమాధి కట్టేందుకు పునాదులు వేస్తున్నట్లు తెలుస్తోంది. అంటే పార్టీని వీడిన బడా నాయకుల వెనుక తిరిగే చోటా నాయకులను తమవైపునకు తిప్పుకోవడం వల్ల పార్టీని ధిక్కరించిన వారికి చుక్కెదురవుతోంది. దీంతో ముందు చూస్తే నుయ్యి.. వెనుక చూస్తే గొయ్యి అన్నట్లుగా ప్రస్తుతం వారి పరిస్థితి తయారైందని చెప్పవచ్చు.

– ఒకే దెబ్బలో కమ్యూనిస్టులకు, బీజేపీకి అంతుచిక్కని వైనం

"సీఎం కేసీఆర్ ఎంతో ముందుచూపుతో ఆలోచించే నేత... రాబోయే రోజుల్లో జరిగే విషయాలను కూడా గ్రహించి ఇప్పుడే వాటిని ఎలా ఎదుర్కోవాలో తెలిసిన నాయకుడు... జనం హృదయాలను ఎలా దోచుకోవాలి... వారికి ఎలా చేరువ కావాలో తెలిసిన రాజకీయ గురువు... ఎత్తులకు పై ఎత్తులు వేయడంతో ప్రావీణ్యం పొందిన వారు... " అని చెప్పక తప్పడం లేదు... ఎందుకంటే ఒకే దెబ్బకు కమ్యూనిస్టులకు, బీజేపీకి అంతుచిక్కన వైనంలా ప్రస్తుత రాజకీయ పరిణామాలు తయారయ్యాయి. ఎందుకంటే నిన్నమొన్నటి వరకు పొత్తుతోనే పోటీ చేస్తామని చెప్పి ఈసారి ప్లేట్ ఫిరాయించి ఖచ్చితంగా గెలిచే వారికే టిక్కెట్లు ఇవ్వడంతో కమ్యూనిస్టులు చిన్నబుచ్చుకున్నారు. కేసీఆర్ ఇచ్చిన ఝలక్‌తో అందరూ అవాక్కయ్యారు. అదే విధంగా బీజేపీ నుంచి కోనేరు సత్యనారాయణ బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకోవడంతో ఆ పార్టీ అసలు ఏం జరుగుతుందో అని తేరుకోలేకపోయింది. ఒకే దెబ్బకు రెండు పిట్టలు అన్నట్లుగా ఒకే దెబ్బతో కమ్యూనిస్టులకు, బీజేపీకి కేసీఆర్ షాక్ ఇచ్చేశారు. ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా, అన్ని పార్టీలు కలిసి కూటమిగా వచ్చి బీఆర్ఎస్‌పైన దాడి చేసినా సరే వాటిని ఎదుర్కొని దృఢంగా నిలబడేలా క్యాడర్‌ను మరింత బలపరుస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే ఇటీవల బీఆర్ఎస్ పార్టీనే నమ్ముకొని ఉన్న సీనియర్ నాయకులకు పార్టీలో పదవులను కూడా అప్పగించారు. అదే విధంగా మరలా సిట్టింగ్‌లకే టిక్కెట్లు ఇవ్వడంతో వారి బలం మరింతగా పెరిగిందనే చెప్పవచ్చు.

## సమన్వయంతో రైతులకు సేవలు అందించాలి: కలెక్టర్ ఆర్.వి.కర్ణన్



**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:** వర్షా భావ పరిస్థితులు, ఎన్ఎస్‌పి ద్వారా సాగునీరు కొరత ఉన్నందున వరి విస్తీర్ణం సాగు గత సంవత్సరంతో పోలిస్తే తగ్గే అవకాశం ఉన్నందున గ్యాప్ లేకుండా వరికి ప్రత్యామ్నాయంగా కంది పెసర, మినుము, బొబ్బర్లు, కూరగాయల సాగు, పచ్చి రొట్టె ఎరువులు, పశు పంటల సాగుకు ప్రణాళిక రూపొందించాలని వ్యవసాయ శాఖ హార్టికల్చర్ శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ఉదయాదిత్యభవన్‌లో వ్యవసాయ, హార్టికల్చర్, సెరికల్చర్ పశుసంర్థక, మత్స్యశాఖ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయశాఖ ఉద్యాన మత్స్యశాఖ, పశు సంవర్థక శాఖలు సమన్వయంతో పనిచేసి రైతులకు సేవలు అందించాలని అన్నారు. వరి అనుబంధ రంగాలలో సాగు పద్ధతులలో నూతన విధానాలను అవలంబించాలని ఆయన తెలిపారు. వరి సాగు గ్యాప్ ఉన్న విస్తీర్ణంలో ఇతర పంటల సాగుకు ప్రత్యేక యాక్షన్ ప్రణాళికని సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో ఎంత మంది ఏవోలు, ఎంఏఓలు ఉన్నారని జెడిని అడగగా 140 మంది విఓలు, 30మంది ఏంఏవోలు ఉన్నారని తెలిపారు. ఎంత మొత్తం స్టాకు నిల్వ ఉన్నది. ఇంకా ఎంత మొత్తం ఎరువులు కావాల్సి ఉందని తెలుసుకున్నారు. 2023 24 రైతు భీమా కింద 2,88,628 మంది నమోదు జరిగినట్లు తెలిపారు. రైతు బీమా ద్వారా రైతులకు ఇన్సూరెన్స్ సౌకర్యము అందరికీ అందేలా చూడాలని అధికారులను ఆయన కోరారు. రైతుబంధు ద్వారా రైతుకు పెట్టుబడి సాయంగా ఎంతమంది రైతులకు లబ్ది చేకూరిందని తెలుసుకున్నారు. ఇప్పటి వరకు రూ. 420కోట్ల రుణమాఫీ జరిగిందన్నారు. హార్టికల్చర్ క్రాపు వైస్ వివరాలు అడిగారు. అయిల్‌పామ్ మొక్కలు వివరాలు, నర్సరీల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అయిల్‌ఫామ్ ఎకరాకు 57మొక్కలు నాటుతున్నట్లు వివరించారు. పశుసంవర్ధక శాఖ ఆసుపత్రులలో ఏఏ సేవలు అందిస్తున్నారని ప్రశ్నించారు. ల్యాబ్‌లో ఎన్ని టెస్టులు చేస్తున్నారు. ఏఏ టెస్టులు చేస్తున్నారు. వెటర్నరీ డిస్పెన్సరీ, రూరల్ లైవ్ స్టాక్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మత్స్యశాఖపై సమీక్షించారు. మత్స్యశాఖ పథకాలపై అవగాహన కలిగించాలని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జెడి సుచరిత, మత్స్యశాఖ వెంకయ్య, ఉద్యానశాఖ అధికారిణి సంగీత లక్ష్మి, పశుసంవర్ధక శాఖ అధికారి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# చైన్‌స్నాచర్ కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు

వైరా,ఆగస్ట్22,(ప్రభాతవార్త):
వైరా పట్టణంలో చైన్‌స్నాచర్‌కు పాల్పడిన వ్యక్తి బైక్‌పై తిరుగుతూ పలు ప్రాంతాల్లో దొంగతనాలకు పాల్పడుతుండటంతో వైరా పోలీసులు నిందితుడి కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు. దొంగతనం జరిగిన ప్రదేశంలోని సిసి పుటేజీ ఆధారంగా నిందితుడి ఫొటోను సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. పలు ప్రాంతాల్లో



అనుమానస్పదంగా ఎవరైనా కనిపిస్తే వెంటనే 100కు డయల్ చేయాలని, దొంగను పట్టుకునేందుకు సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. దొంగ కోసం వైరా పోలీసులు పలు బృందాలుగా గాలింపులు చేపడుతున్నారు. ఎవరైనా అనుమానస్పద స్థితిలో కనిపిస్తే వైరా ఏసిపి 8712659146, సిఐ 8712659147, ఎస్సై 8712659148, కొణిజర్ల ఎస్సై 8712659150 నెంబర్లకు వెంటనే కాల్ చేయాలని కోరారు.

# కల్లూరు పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన పోలీస్ కమీషనర్

కల్లూరు, ఆగస్టు 22, ప్రభాతవార్త
కల్లూరు, తల్లాడ పోలీస్‌స్టేషన్లను పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్ ఆకస్మికంగా సందర్శించారు. మంగళవారం ఆయా పోలీస్‌స్టేషన్‌లకు చేరుకున్న పోలీస్ కమీషనర్ స్టేషన్ నిర్వహణ, పోలీస్‌ల పనితీరు, పరిసరాలు, రికార్డులను పరిశీలించారు. శాంతి భద్రతలు, నేరాల నియంత్రణకు పోలీస్‌లు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకుని తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ ఫిర్యాదులపై తక్షణమే



స్పందించాలని, శాంతి భద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. కేసుల నమోదు విషయంలో తత్సారం చేయవద్దన్నారు. ఈ సందర్భంగా కల్లూరు నూతన పోలీస్‌స్టేషన్



భవనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏసిపి రామానుజం, వైరా ఏసిపి రెహామాన్, సిఐ హనూక్, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా దరఖాస్తు సమర్పించిన విజయ్ గాంధీ



బూర్గంపహాడ్ ప్రభాతవార్త:
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వాది ఆదేశాల మేరకు, డీసీసీ అధ్యక్షులు పొదెం వీరయ్య ఆశీస్సులు, సూచనల మేరకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యంత్రాంగం సమన్వయంతో పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దరఖాస్తును మంగళవారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ జెడ్పిటిసి సభ్యులు బట్టా విజయ్ గాంధీ అందజేశారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాది కేశవ్‌రెడ్డి, అశ్వాపురం మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రముఖ న్యాయవాది భజన సతీష్‌కుమార్, అశ్వాపురం మండల ఎస్సీ సెల్ నాయకులు మచ్చా నరసింహారావు, మానాది సైదల్, సంపత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అసలైన అర్హులకు దక్కని చేతివృత్తుల సాయం

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:
బీఆర్ఎస్ నాయకులకు, కాంట్రాక్టర్లకు ఉద్యోగస్తులకు, బీసీ కార్పొరేషన్ పథకం కింద ఇంతకముందు తీసుకున్న వారికా మీరు ఇచ్చేది, ప్రజలు మఖ్యపడి మీసేవల చుట్టూ పసి పిల్లలతో మహిళలు నర్తిఫికేట్ల కోసం నానా తంటాలు పడి తిరిగి తెచ్చుకొని, లక్ష



బుణం వస్తే ఆర్థికంగా కొద్దిగా అభివృద్ధి చెందుతామని అనకున్నారు. బీఆర్ఎస్ నాయకులు ఆస్తులు ఉన్నోలకి, స్థానిక నాయకుల తోత్తులకు ఇస్తుంటో, మరి నిజమైన అర్హులకు ఇప్పుడు లబ్ది చెందుతాయిని, రాజకీయాలకు అతీతంగా ఈ పథకం అందరికీ అందాలని, కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుని బీసీలకు న్యాయం చేయాలని, ఇప్పుడు జరిగిన అవకతవకలను సరిచేకపోతే కలెక్టర్ కార్యాలయం ముట్టడికి భద్రాద్రి బీసీ సంఘం నాయకులు, బీసీ బంధువులు సన్నద్ధమౌతరని బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు మహంకాళి రామారావు పత్రిక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంగం జిల్లా మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన కారు

## ఇద్దరికి తీవ్ర గాయాలు

సత్తుపల్లి, ఆగస్టు 22, ప్రభాతవార్త:
ఖమ్మం వైపు నుండి సత్తుపల్లికి ద్విచక్రవాహనంపై వస్తున్న వారిని ఖమ్మం వైపు వ్రాంగ్ రూట్‌లో వెళ్తా జ్యోతి నియలం స్కూల్ సమీపంలోకి రాగానే ద్విచక్రవాహనంను ఢీ కొట్టిన సంఘటన మంగళవారం చోటు



చేసుకుంది. సత్తుపల్లి ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం పెనుబల్లి మండలం, చిన్నమ్మగూడెం గ్రామానికి చెందిన కృష్ణ ప్రసాద్ మరో వ్యక్తి సత్తుపల్లికి ద్విచక్రవాహనంపై వస్తుండగా, సత్తుపల్లి పెట్రోల్ బంక్‌లో ఏపి 37 బీజె 6245 నెంబర్ గల కారు డీజిల్ పోయించుకొని వ్రాంగ్ రూట్‌లో వెళ్లి ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టడంతో ద్విచక్రవాహనంపై వస్తున్న ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలైయ్యాయి. కృష్ణ ప్రసాద్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో సత్తుపల్లి ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సుదీర్ఘ విచారణ అనంతరం దాడి కేసును కొట్టి వేసిన జ్యుడిషియల్ కోర్టు

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :
2013వ సంవత్సరంలో పురుషోత్తపట్నం గ్రామానికి చెందిన పాలకుర్తి సత్యనారాయణ అనే వ్యక్తి తనపై పబ్బతి కుమార్ అనే వ్యక్తి దాడి చేసి కర్రతో కొట్టి తీవ్రంగా గాయపరిచాడని భద్రాచలం పోలీసు స్టేషన్‌లో కేసు పెట్టారు. సాక్ష్యాధారాలు, కేసు పూర్వపరాలు పరిశీలించి సుదీర్ఘ విచారణ అనంతరం భద్రాచలం ప్రథమ శ్రేణి న్యాయమూర్తి నిందితుడిని నిర్దోషిగా పేర్కొంటూ తీర్పునిచ్చారు. నిందితుని తరుపున న్యాయవాది పామరాజు తిరుమలరావు కేసును వాదించారు.

# నేరాలు-దారుణాలు

## మానవత్వం చాటుకున్న గంటా రాధ

పినపాక, ప్రభాతవార్త, ఆగస్టు 22 :



మండలంలోని అక్కినేపల్లి మల్లారం నుండి పాయం రాజేష్ తన కుటుంబ సభ్యులతో ద్విచక్రవాహనంపై పాల్వంచ వెళ్తుండగా మార్గ మధ్యలో బీటీపీఎస్ గేట్ వద్ద ఎదురుగా ఉన్న గుంతలు తప్పించబోయి ప్రమాదవశాత్తు ద్విచక్రవాహనంపై నుండి చిన్న పాప, తల్లి కిందపడ్డారు. అదే మార్గంలో వస్తున్న దానధర్మ ట్రస్టు ఛైర్మన్ రాధ వెంటనే ప్రమాదంలో గాయపడిన చిన్నారిని, తల్లిని తన వాహనంలో మణుగూరు పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రమాదంలో గాయపడిన చిన్నారి, తల్లి ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు.

## సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు తప్పవు.

ముదిగొండ, ఆగస్టు 22, ప్రభాతవార్త :



సోషల్ మీడియా వేదికగా ఏ పార్టీ వారైనా తప్పుడు పోస్టులు పెడుతూ అసత్య ప్రచారాలు, వ్యక్తిగత దూషణలు చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, కేసులు నమోదు చేస్తామని ముదిగొండ ఎస్సై నరేష్ స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో పోస్టులను, పోటోలు, వీడియోలను, వాట్సాప్ స్టేటస్ ద్వారా ఇతరులను కించపరిచిన, ఇతరుల వ్యాఖ్యాలను షేర్ చేసే ముందు పరిశీలన చేయాలని అది నిజమో...? కాదో...? నిర్ధారణ చేసుకోవాలని వివాదాస్పదమైన పోస్టులకు దూరంగా ఉండాలని గ్రూప్ అడ్మిన్ కూడా పోస్ట్ పరిశీలన చేయాలని సూచించారు. రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు ఉండరు. కాబట్టి అందరు కూడా గ్రామాలలో స్నేహపూరిత వాతావరణం కలిగి ఉండాలి. సోషల్ మీడియాని పోలీస్ శాఖ ప్రతిరోజు పరిశీలిస్తుంది.ఇ కాబట్టి ప్రతి ఒక్కరు పోస్ట్ చేసే ముందు ఆలోచించి పోస్ట్ చేయాలని, లేనియెడల వారిపైన, గ్రూప్ అడ్మిన్‌లపైనా నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుంది.

## కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మెడలో గొలుసు చోరీ

వైరా,ఆగస్ట్22,(ప్రభాతవార్త):



వైరా ప్రాథమిక వైద్యశాలలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న ఉద్యోగి మధ్యాహ్నం భోజనానికి ఇంటికి వెళుతుండగా గుర్తుతెలియని దుండగుడు ఆమె మెడలోని బంగారు గొలుసును అపహరించిన సంఘటన మంగళవారం వైరా పట్టణంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వైరా ప్రాథమిక వైద్యశాలలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న ధనలక్ష్మి మధ్యాహ్నం తన విధులను ముగించుకొని ప్రక్కనే ఉననన బాలాజి అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటూ మధ్యాహ్న భోజనానికి వెళుతుండగా బైక్‌పై వచ్చిన దుండగుడు ఆమె మెడలోని నాలుగు తులాల బంగారు తాడును అపహరించారు. దీంతో అప్రమత్తమైన ఆమె కేకలు వేయడంతో చుట్టుప్రక్కల వారు చేరుకోవడంతో దొంగ పరారయ్యాడు. సంఘటనా స్థలాన్ని వైరా ఏసిపి రెహమాన్, సిఐ సాగర్, ఎస్సై మేడా ప్రసాద్ పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యుత్ షాక్‌కు గురై మూడు మేకలు మృతి

నేలకొండపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త:
కోనాయిగూడెం గ్రామ రైతు కోటి సైదారెడ్డికి చెందిన మూడు మేకలు మంగళవారం విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందాయి. బోదులబండ గ్రామ సమీపం లోని పొలం వద్ద మూడు మేకలు మేత మేస్తుండగా విద్యుత్ ట్రాన్స్ఫారంకు గల స్తంభంకు సపోర్టుగా ఉన్న వైరుకు కరెంట్ సరఫరా అవ్వడంతో ఈ ప్రమాదం జరిగింది. మృతి చెందిన మూడు మేకల విలువ రూ.60వేలు ఉంటుందని బాధిత రైతు కోటి సైదారెడ్డి తెలిపారు.




## భద్రాద్రి నిత్యాన్నదానానికి విరాళం



భద్రాచలంకల్చలర్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో ప్రతిరోజు సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తుల సౌకర్యార్థం నిర్వహించే నిత్యాన్నదాన్నదాన పథకానికి ఖమ్మం పట్టణానికి చెందిన కొర్లకుంట కిషోర్ రూ.50,116ల విరాళాన్ని దేవస్థాన అధికారులకు అందజేశారు. మంగళవారం శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన ఈయన దర్శనానంతరం ఈ విరాళాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా అంతరాలయంలో ప్రత్యేక పూజల అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు.

## మనోహరంగా రామయ్య కళ్యాణం





భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు



భద్రాచలంఅర్భన్, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలోని కూనవరం రోడ్డులో ఉన్న సరస్వతి శిశుమందిర్‌లో మెగాస్టార్ చిరంజీవి ఫ్యాన్స్ ఆధ్వర్యంలో సినీ హీరో చిరంజీవి 68వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిర్రు సుధాకర్ కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టిన అనంతరం మాట్లాడుతూ.. చిరంజీవి బ్లడ్ బ్యాంకు ఏర్పాటు చేసి వేలాది మందికి ప్రాణదాతగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, కార్తికేయ, సాకేత్, సురేంద్ర, ప్రకాష్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## చిరు ఫ్యాన్స్ ఆధ్వర్యంలో మెగాస్టార్ మెగాస్టార్ జన్మదిన వేడుకలు



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

సినీ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను దుమ్ముగూడెం మండల చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీనగరం ప్రధాన సెంటర్‌లో బర్త్‌కేక్‌ను కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టుకున్నారు. ఈ సందర్భంగా చిరంజీవి ఫ్యాన్స్ మాట్లాడుతూ .. వెండి తెర ఇలవేల్పు తెలుగు సినీ కళామతల్లి ముద్దు బిడ్డ కోట్లాది సినీ ప్రేక్షకులకు తన నాటనతో కనువిందు చేసిన చిరంజీవి మెగాస్టార్ అని వారు కొనియాడారు. ఈ సందర్భంగా లక్ష్మీనగరంలోని సీఎస్ఐ పాఠశాలలో పిల్లలకు బిస్కెట్లు, చాక్లెట్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి ఫ్యాన్స్ సభ్యులు పూదోట సూరిబాబు, కనుబుద్ది దేవా, పతివాడ జగదీష్, ఎడ్ల శివ, రామారావు, కొండపల్లి నరేంద్ర, తుంపెల్లి యేసుబాబు, అల్లాడి శ్రీకాంత్, గడ్డం బాలాజీ, సంత్రపల్లి వెంకటేశ్వరరావు, కొత్తూరి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## పర్ణశాలలో హోమియా, ఆయుర్వేదిక్ వైద్యశిబిరం



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మండల పరిధిలోని పర్ణశాల గ్రామంలో ఉచిత హోమియా, ఆయుర్వేద వైద్యశిభిరాన్ని మంగళవారం నిర్వహించారు. ఆర్లగూడెం ఆయుర్వేద వైద్యశాల వైద్యాధికారిణి డా.ఉషారాణి హోమియాపతి డా.రాజేష్‌బాబు, ఆధ్వర్యంలో ఈ వైద్యశిభిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ఆరోగ్య సమస్యలకు చికిత్సలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆయుర్వేదం, హోమియోపతి వైద్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎన్.వో మహబూబ్, ఎస్‌సీఎస్ ఈశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీముత్యాలమ్మవారికి ప్రత్యేక పూజలు


దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి ఉన్న గ్రామదేవత శ్రీముత్యాలమ్మ అమ్మవారికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని నూతన పట్టువస్త్రములు, పూలమాలలతో అలంకరించి మేళతాళాలు, డప్పు వాయిద్యాల మధ్య మంగళహారుతులు ఇచ్చారు. చుట్టు పక్కల గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ఆవరణలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు చుక్కా గణేష్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పలువురు గ్రామపెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## బీసీ బంద్ ఫైన్‌ల లిస్టుతో ఎమ్మెల్యేకి ఏ విధమైన సంబంధం లేదు

భద్రాచలంఅర్భన్, ప్రభాతవార్త:



బీసీ బందు బిఆర్ఎస్ పార్టీ ఏజెంట్ల బందుగా మారిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్ ఎద్దేవా చేశారు. మంగళవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ .. భద్రాచల శాసనసభ్యులు పొదెం వీరయ్యని బీసీ బంధు లబ్ధిదారుల ఎంపిక విషయంలో ఏ ఒక్కరి పేరును గాని ఎంపికైన లబ్ధిదారులజాబితాను గాని అధికారులు అడగడం జరగలేదన్నారు. కనీసం ఎమ్మెల్యేకు సమాచారం ఇవ్వకుండానే అభ్యర్థుల ఎంపిక విషయంలో ఎంపీడీఓలు, అధికార పార్టీ నాయకులే లిస్టును ఫైనల్ చేయడం జరిగిందన్నారు. కానీ గ్రామాలలో ఎమ్మెల్యే ఫైనల్ లిస్ట్ అంటూ ప్రచారం చేయడం సమంజసం కాదని, కనీసం అభ్యర్థుల ఎంపిక గురించి ఒక్క మాట కూడా చెప్పకుండా నేడు ఎమ్మెల్యే ఫైనల్ లిస్ట్ అంటూ ఆయన పేరును బధనం చేసే విధంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదని, గిరిజన ఎమ్మెల్యేను అవమాన పరిచే విధంగా ఉందన్నారు. ఈ విషయంపై త్వరలోనే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని ప్రకటన ద్వారా తెలిపారు.

## రెండవ ఏఎన్ఎంల సమ్మెపై ప్రభుత్వం స్పందించాలి



భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:

గత ఏడు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా రెండవ ఏఎన్ఎంలు చేస్తున్న సమ్మెపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని, రెండవ ఏఎన్ఎంల భద్రాచలం నియోజకవర్గ నాయకులు బాలనాగమ్మ, సారికలు అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఎన్నో సంవత్సరాల నుంచి నేషనల్ హెల్త్ మిషన్‌లో సేవలందిస్తున్న మాపై ప్రభుత్వం కనికరించి మా సమ్మెను విరమింపజేసేలాగా మా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని అన్నారు. మా సమ్మె వల్ల గ్రామాల్లో వైద్య సేవ నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రభుత్వం స్పందించి చర్చలకు పిలిచి మా సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమ్మెలో వీరభద్రమ్మ, సమ్మక్క, స్వరాజ్యలక్ష్మి, విజయలక్ష్మి, స్వాతి, పూర్ణ, పద్మ, ముత్తమ్మ, శ్యామల, భూలక్ష్మి, భద్రమ్మ, సరస్వతి, విజయ, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఈపిఎస్95 పెన్షనర్లకు రూ.9వేల పెన్షన్ ఇవ్వాలన్ని ధర్నా



భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:

ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం భద్రాచలం సబ్ కలెక్టర్ వారి కార్యాలయం ముందు భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు చల్లగుళ్ళ నాగేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు ఏంవి ఎస్.నారాయణ, భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కెఎస్ఎల్‌వి ప్రసాద్‌ల నాయకత్వంలో ధర్నా నిర్వహించి మెమోరాండం సమర్పించారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీకి ఈపీఎస్ 95 పెన్షనర్ల సమస్యలతో కూడిన మెమోరాండమును పంపమని కోరారు.

# కాంగ్రెస్‌పార్టీ టికెట్ తెచ్చుకుంటా:బెల్లయ్యనాయక్

మహబూబాబాద్, ఆగస్టు22, ప్రభాతవార్త

మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అరాచకాల నుండి మహబూబాబాద్ ప్రజలకు త్వరలోనే విముక్తి కల్పిస్తానని రాష్ట్ర ఆదివాసి చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్ అన్నారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. సిఎం కేసీఆర్ ఓడిపోతాననే భయంతో రెండుచోట్ల పోటికి దిగుతున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలోని అవినీతి పరులందరికి సిఎం కేసీఆర్ టికెట్ ఇచ్చారని విమర్శించాడు.



రాష్ట్రంలో ప్రజలు బిఆర్ఎస్ నాయకులు చెప్పే మాటలను నమ్మే పరిస్థితిలో లేరని ప్రజలందరి చూపు కాంగ్రెస్ వైపే ఉందని అన్నారు. శంకర్‌నాయక్ చేసే అరాచకాలను ప్రజలకు తెలియజేస్తానని అన్నారు. ప్రజలను ఓటు అడిగే హక్కు రాష్ట్రాన్ని ప్రసాదించిన కాంగ్రెస్ పార్టీకే ఉందని అన్నారు. రాష్ట్రంలోని 12ఎస్టి నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ గెలువడం ఖాయమన్నారు. వచ్చేది కాంగ్రెస్ పార్టీ అని అధికారంలోకి రాగానే అవినీతి అధికారులను వదిలిపెట్టే ప్రసక్తె లేదని హెచ్చరించారు. పార్టీ టికెట్ తెచ్చుకొని నియోజకవర్గంలో విజయఢంకా మోగిస్తానని ధీమా వ్యక్తం చేశారు.

# మధిరిలో ఒక్కఛాన్స్ ఇవ్వండి...

- మధిర ప్రజలకు అభివృద్దేంటో చూపిస్తా- మూడుసార్లు గెలిచిన అభ్యర్థి చేసింది శూన్యం
- ఈసారి అవకాశం ఇస్తే అన్నివర్గాలతో మమేకమై పనిచేస్తా- సిఎం కెసిఆర్‌ను విమర్శించే స్థాయి భట్టికి లేదు
- సిఎం కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన 'లింగాల'- విలేకరుల సమావేశంలో జిల్లాపరిషత్‌ఛైర్మన్ లింగాలకమల్‌రాజ్



మధిర,ఆగస్టు8(ప్రభాతవార్త

ఒక్కసారి తనకు అవకాశం ఇస్తే మధిర నియోజకవర్గంలోని అన్నివర్గాల ప్రజలతో మమేకమై రాజకీయాలకు అతీతంగా సిఎం కెసిఆర్ నేతృత్వంలో అభివృద్ధికి బాటుల వేస్తానని మధిర బిఆర్ఎస్ అభ్యర్థి జిల్లా పరిషత్ ఛైర్మన్ లింగాలకమల్‌రాజు ప్రజలను కోరారు .మంగళవారం మధిరలోని పార్టీ కార్యాలయంలో సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకాన్ని నిర్వహించిన అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి సంక్షేమపథకాలు అమలుచేసిన ఘనత సిఎం కెసిఆర్‌దేనని, జిల్లా పరిషత్‌ఛైర్మన్ లింగాల కమల్‌రాజ్ అన్నారు. తనకు సీటు కేటాయించడం పట్ల సిఎం కెసిఆర్,వర్కింగ్ప్రెసిడెంట్ కెటిఆర్,జిల్లా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్,ఎంపినామానాగేశ్వరరావు,సీడ్స్‌కా .ఛైర్మన్ కొండబాలకోటేశ్వరరావు, ఎమ్మెల్సీ తాతామధు, రాజ్యసభసభ్యులు వద్దిరాజు రవిచంద్ర,పార్థసారధిరెడ్డిలకు ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. సిఎం కెసిఆర్ తనపట్ల ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీనాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో సమన్వయంతో నియోజకవర్గంలో గులాబీజెండాను ఎగుర వేస్తామని, తనగెలుపును కానుకగా ఇస్తానన్నారు. 2018లో ఓటమి తరువాత బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ద్వారా జిల్లా పరిషత్‌ఛైర్మన్‌గా తన నాయకత్వంలో నియోజకవర్గంలో జరిగిన అన్ని ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తాచూపిందని, దీనిలో వందలాది మంది కార్యకర్తల కృషి,కసి పట్టుదల ఉన్నదన్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి సంక్షేమపథకాలను అమలుచేస్తూ వచ్చానన్నారు. కరోనాతో పాటు అన్ని సమయాల్లో ప్రజలతో ఉన్నానన్నారు. మధిరకు ఎమ్మెల్యే గా అధికారపార్టీ అభ్యర్థి లేకున్నా జిల్లా మంత్రి పువ్వాడ,ఎంపి నామానాగేశ్వరరావుల సహకారం,తోడ్పాటుతో ప్రభుత్వం ద్వారా మధిర నియోజకవర్గ కేంద్రంలో రూ.100కోట్ల మేర అభివృద్ధి పనులను చేయించడం జరిగిందని, గ్రామస్థాయిలో లక్షలాదిరూపాయల వ్యయంతో మౌళిక సమస్యల పరిష్కారానికి, అభివృద్ధికి కృషిచేసానన్నారు. మధిర నియోజకవర్గ ప్రజలు మూడుసార్లు గెలిపించిన ఎమ్మెల్యే మధిరను వదిలి రాష్ట్రంలో తిరుగుతున్నారని, ఓటేసి గెలిపించిన నాయకుడు ప్రజలు ఉంచిన నమ్మకాన్ని వదిలి స్వప్రయోజనాల కోసం పనిచేసుకుంటున్నారని విమర్శించారు. నియోజకవర్గంలో పాదయాత్ర చేస్తే జనాలేలేని పరిస్థితి ఎదురైతే, రెండుమండలాల్లో యాత్రను పూర్తిచేయకుండానే వదిలేసాడని, గెలిపించిన ప్రజల సమస్యలను వదిలి రాష్ట్రప్రజల సమస్యలు తెలుసుకునేందుకు మరోపాదయాత్రను చేపట్టాడని విమర్శించారు. ఈచివరి మూడునెల లైనా ప్రజల మధ్యన తిరగాలని, కనీసం ప్రభుత్వం అందించే సంక్షేమపథకాల పంపిణీలోనైనా పాల్గొనాలని, అప్పుడైనా ప్రజలు మేము ఓటేసిన నాయకుడొచ్చాడని చూసుకుంటారని హితవుపలికారు. సిఎం కెసిఆర్ రెండు సెగ్మెంట్లలలో పోటీచేస్తానని ప్రకటిస్తే అదేదో తప్పుగా బిఆర్ఎస్ ఓటమికి సంకేతంగా విమర్శలు చేస్తున్నారని,రాహుల్‌గాంధి, సోనియా గాంధీలు పోటీ చేసిన సందర్భాలు లేవాఅని ఈవిడత గతంకంటే మరో 5స్థానాల్లో బిఆర్ఎస్ గెలిచి సెంటరీదాటుతుందని లింగాల అన్నారు. పదేళ్ళుగా ప్రజల మద్దతుతో పాలన సాగిస్తున్న సిఎం కెసిఆర్‌ను విమర్శించే స్థాయి అర్హత భట్టికి ఉందా అని ప్రశ్నించారు. మధిర ప్రాంతాన్ని పట్టించుకోని వ్యక్తికి మూడుసార్లు అవకాశం ఇచ్చారని, ఈవిడత తనకు అవకాశం ఇస్తే అధికారపార్టీ ఎమ్మెల్యేగా ఈప్రాంత అభివృద్ధికి కృషిచేస్తానన్నారు. తనకు మద్దతుగా నిలిచి గెలిపిస్తే మధిరకు లాభమని, భట్టివిక్రమార్కను గెలిపిస్తే ఆయనకు ఆయన కుటుంబానికి మాత్రమే లాభమని అన్నారు.విజ్ఞులైన మధిర ప్రజలు తన విన్నపాన్ని ఆలోచించి అండగా నిలుస్తారని,ఆశీర్వదిస్తారని ఆశిస్తున్నట్లు లింగాల పేర్కొన్నారు. ఈసమావేశంలో పార్టీ బాద్యులు కనుకూరివెంకటేశ్వరరావు,బొగ్గులభాస్కర్‌రెడ్డి,అరిగ శ్రీను,ఎఎంసిఛైర్మన్ బంధం శ్రీనివాసరావు, ఛైర్‌పర్సన్ మొండితోకలత,ఎంపిపి మెండెంలలిత వెంకన్న, ఆత్మఛైర్మన్ గుర్రంరామారావు, మాజీఛైర్మన్‌రంగిశెట్టికోటేశ్వరరావు,చిత్తారునాగేశ్వరరావు, 'సుశీల'కరివేద వెంకటేశ్వరరావు, బివిఆర్,వెలగపూడిశివరామకృష్ణ,కూనానరేందర్‌రెడ్డి, కరివేదసుధాకర్ తదితరులున్నారు.

# పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన పోలీస్ కమీషనర్





తల్లాడ ఆగస్టు 22, ప్రభాతవార్త

తల్లాడ పోలీస్‌స్టేషన్లను పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్ సందర్శించారు. మంగళవారం ఆయా పోలీస్‌స్టేషన్‌లకు చేరుకున్న పోలీస్ కమీషనర్ స్టేషన్ నిర్వహణ, పోలీస్‌ల పనితీరు, పరిసరాలు, రికార్డులను పరిశీలించారు. శాంతి భద్రతలు, నేరాల నియంత్రణకు పోలీస్‌లు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకుని తగు సూచనలు చేశారు. ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని, శాంతి భద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. కేసుల నమోదు విషయంలో తత్సారం చేయవద్దన్నారు. ఎన్నికల సమయం దగ్గరలో ఉన్నందున ఎటువంటి వివాదాలకు తావులేకుండా వ్యహరించాలని సూచించారు. వినాయక చవితి ,ఇతర పండుల విషయంలో మైక్‌లకు అనుమతుల వంటి అంశాలపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏసిపి రామానుజం, వైరా ఏసిపి రెహమాన్, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రీశుని సేవలో ప్రముఖులు

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారిని మంగళవారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన మర్యాదలతో కార్యనిర్వహణాధికారి గీతారెడ్డి ఘనస్వాగతం పలికారు. దర్శించుకున్న వారిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, రాష్ట్ర హ్యాండీ క్రాఫ్ట్స్ డెవెలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ బొల్లం సంపత్‌కుమార్‌గుప్తలు కుటుంబసమేతంగా దర్శించారు. అంతరాలయం చుట్టూ ప్రదక్షణ అనంతరం అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించి వేదాశీర్వచనం అందజేశారు. అధికారులు శ్రీస్వామి ప్రసాదాన్ని అందజేశారు.

గొంగిడి హ్యాట్రిక్ విజయాన్ని .....

ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డిని మూడవసారి ఎమ్మెల్యేగా అభ్యర్థిగా ప్రకటించిన ముఖ్యమంత్రికి బీఆర్ఎస్ నాయకులు ధన్యవాదాలు తెలుపుతూ కైలాసపురం శ్రీరేణుకా ఎల్లమ్మ తల్లిని ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి హ్యాట్రిక్ విజయాన్ని సాధించాలని పూజలు చేశారు.




# మధిర సీటు మాదిగలకే ఇవ్వాలి

-తనకు న్యాయం జరిగేవరకు పోరాటం చేస్తా
(బిఆర్ఎస్ నాయకుడు బొమ్మెరరామ్మూర్తి)



మధిర,ఆగస్టు8(ప్రభాతవార్త

మధిర నియోజకవర్గంలో ఈవిడత మాదిగలకే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్‌పార్టీ సీనియర్ నాయకుడు బొమ్మెరరామ్మూర్తి మంగళవారం మధిర పట్టణంలోని తెలంగాణతల్లి విగ్రహం వద్ద నిరసనదీక్షను చేపట్టారు. పలువురు బిఆర్ఎస్ అనుబంధ సంఘాలకు చెందిన నాయకులతో కలిసి దీక్షలో పాల్గొన్న బొమ్మెరరామ్మూర్తి మాట్లాడుతూ తాను తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావం నుండి ఉద్యమకారునిగా రాష్ట్రంకోసం జరిగిన ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసానన్నారు. దళిత మాదిగ సామాజికవర్గానికి చెందిన తాను పార్టీకార్యక్రమాలను విస్తృతం చేయడంతో పాటు మధిర నియోజకవర్గంలో ఉనికిని చాటి టిఆర్ఎస్ జెండాను గ్రామగ్రామాన ఏర్పాటుచేసి బలోపేతానికి కృషిచేసానన్నారు. తనకు పార్టీ నుండి తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తంచేసిన బొమ్మెర న్యాయం జరిగేవరకు నిరసనపోరును కొనసాగిస్తానని తెలిపారు.

# ర్రాష్టంలో రానున్నది బీజేపీ ప్రభుత్వం

-మాజీ ఎమ్మెల్యే కుంజా సత్యవతి



చర్ల ప్రభాతవార్త:

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రవేశ పెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలతోనే రానున్న ఎన్నికల్లో మరోసారి కేంద్రంలోను, తెలంగాణ రాష్ట్రంలోను డబుల్ ఇంజన్ సర్కార్ రాబోతుందని భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కుంజ సత్యవతి అన్నారు. చర్ల మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో మంగళవారం చర్ల మండల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కుంజా సత్యవతి మాట్లాడుతూ.. మద్యంపై ప్రభుత్వానికి ఉన్న శ్రద్ధ విద్యా, వైద్యంపై లేదని, దేశంలో మోడీ పాలన ప్రపంచ దేశాలకు ఆదర్శంగా ఉంటే కేసీఆర్ పాలన అవినీతికి ఆదర్శంగా ఉందని అన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గం కోకన్వీనర్ బిట్రగుంట క్రాంతికుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు సంతపురి సురేష్, మండల ప్రధాన కార్యదర్శి ఎడవల్లి శేషగిరిరావు, వెంబడి హరినాద్, కార్యదర్శి కొండేటి చంద్ర శేఖర్, ముత్యాల తాతాజీ, చిడెం జగన్, పగడాల శ్రీధర్, గుమ్మల వేణు, కారం సురేష్, మేడి స్వరూప, సోడి ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అడిషనల్ కలెక్టర్‌ను కలిసిన ఏర్పల

భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :

యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) భాస్కర్‌ను సమాచార హక్కు చట్టం ప్రచార సమితి రాష్ట్ర అధ్యక్షులు ఏర్పల శ్రీనివాస్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అన్ని మండలంలో తహసిల్దార్ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం బోర్డు ఏర్పాటు చేయాలని కోరినట్లు శ్రీనివాస్ తెలియజేశారు

# గుండె వ్యాధుల విషయంలో ఇక నో టెన్షన్...

- 17 ఏండ్లపాటు యశోదా ఆస్పత్రిలో గుండె వైద్యునిగా సుధీర్ఘ అనుభవం
- పుట్టిన గడనడకు సేవ చేయాలనే ఇక్కడ వైద్య సేవలు
- 2007 నుంచి రెండు వారాలకు ఒకసారి కొత్తగూడెం వస్తున్నా
- విలేఖరుల సమావేశంలో గుండెవైద్య నిపుణులు డాక్టర్ రవికాంత్ అత్తులూరి



***కొత్తగూడెం, ఆగస్టు 22 - ప్రభాతవార్త:***

గుండె జబ్బులతో బాధపడేవారు ఇక ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వైద్యం నిమిత్తం హైదరాబాద్, చెన్నై, విజయవాడ, బెంగుళూరు లాంటి ప్రాంతాలకు పరుగులు పెట్టాల్సిన పనిలేదని, ప్రపంచ స్థాయి ప్రమాణాలతో 17 ఏండ్ల పాటు హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో కార్డియాలజిస్టుగా సేవలు అందిస్తూ ఎంతో మంది కొత్తగూడెం ప్రాంతానికి చెందిన వారికి సైతం వైద్య సదుపాయాలు అందించడం జరిగిందని ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ రవికాంత్ అత్తులూరి అన్నారు. స్థానిక లేపాక్షి హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2007 నుంచి రెండు వారాలకు ఒకరోజు కొత్తగూడెం ప్రాంత వాసులకు అందుబాటులో ఉంటూ వారికి వైద్య సదుపాయాలు అందించడం జరుగుతుందని ఆయన చెప్పారు. తాను కూడా ఈ ప్రాంత వాసిగా తాను పుట్టిన గడ్డకు తన వంతు సేవ చేయాలన్న సంకల్పంతో గుండె




సంబంధిత వ్యాధులకు క్రమం తప్పకుండా రెండు వారాలకు ఒకసారి వచ్చి చికిత్స అందిస్తున్నానని అన్నారు. దీని ఫలితంగా గుండె వ్యాధి ఉందన్న అనుమానంతో కొన్ని పరీక్షల్లో వచ్చిన చిన్న చిన్న మార్పుల మూలంగా ప్రధాన నగరాలకు వెళ్లి ట్రీట్‌మెంట్ తీసుకోవాలనుకొని వృధాగా లక్షల్లో ఖర్చు చేసుకుంటున్న వారికి తమను సంప్రదించడం మూలంగా చికిత్స అందించడం జరిగిందన్నారు. గుండె సంబంధిత వ్యాదులను నయం చేసేందుకు అత్యాధునిక సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, కరోనరి యాంజియోగ్రామ్, యాంజియోప్లాస్టీ లాంటి అధునాతన పద్దతులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. కాంప్లెక్స్ యాంజియోప్లాస్టిలో ప్రధానంగా కాల్షియం రాయి వలె ఉన్న చోట ఆర్బిటాల్ ఎతరెక్టమీ, రోటాబ్లేషన్, ఇంట్రా వెస్యూలార్ విత్ ట్రిప్సీ లాంటి పద్దతులను అవలంభించి కాల్షియం పేరుకు పోయిన చోట చికిత్స చేయడం జరుగు తుందన్నారు. వీటితో పాటు వై జంక్షన్ యాంజి యోప్లాస్టి, లెఫ్ట్ మెయిన్ యాంజియోప్లాస్టి లాంటివి సైతం కూడా ఉన్నాయన్నారు. ఫేస్ మేకర్ ఏఐసీడీ ఇంప్లాంట్స్, సీఆర్‌టీ డీ ఇంప్లాంట్స్‌తో పాటు ఓసీటీ గైడెట్ లాంటి అత్యాధునిక వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉండటమే కాకుండా సుధీర్ఘ అనుభవంతో వీటిని చేయడం జరుగుతుందన్నారు.




## మీ సేవలు మళ్లీ భద్రాద్రి జిల్లాకు కావాలి

- హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్‌ను కలిసిన కామేష్

***కొత్తగూడెం, ఆగస్టు 22 - ప్రభాతవార్త:***



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఓ కలెక్టర్‌గా విధులు నిర్వహించి తనదైన ముద్ర వేసుకొని హైదరాబాద్ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న దురిశెట్టి అనుదీప్‌ను బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ మంగళవారం హైదరాబాద్ కలెక్టరేట్‌లో మర్యాద పూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ చేసిన సేవలను కామేష్ గుర్తు చేశారు. ఒకవేళ మళ్లీ అవకాశం వస్తే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు విచ్చేసి తమ సేవలను మరోసారి మాకు అందించాలని కోరారు.

## ఉద్యమ క్షేత్రంలో ఉగ్గుపాలు పడుతూ...

***కొత్తగూడెం టౌన్, ఆగస్టు 22 - ప్రభాతవార్త:***



పదహారేళ్లుగా ప్రభుత్వానికి... ప్రజలకు సేవలందిస్తున్న తమకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ రెండో ఏఎన్ఎంలు నిరవదిక సమ్మె ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. సమ్మె సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ధర్నా చౌక్‌లో సిబ్బంది నిరసన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వివిధ రూపాల్లో నిరసనలు తెలుపుతున్నారు. ఈ నేపద్యంలో బాలింతలైన రెండో ఏఎన్ఎం మహిళా సిబ్బంది తమ చంటి పిల్లలకు ఆ ఉద్యమ క్షేత్రంలోనే తమ చంటి పిల్లలకు ఉగ్గుపాలుపడుతూ చెట్లకు ఉయ్యాలలు కట్టి పిల్లలను లాలిస్తూనే పోరాటంలో తమ పాత్ర పోషిస్తున్నారు.

# కారెక్కిన 'చిన్ని'... కమలానికి గుడ్‌బై...

- బీజేపీకి రాజీనామా చేస్తున్నట్లు బహిరంగ ప్రకటన
- విలేఖరుల సమావేశంలో కోనేరు సత్యనారాయణ

***కొత్తగూడెం, ఆగస్టు 22 - ప్రభాతవార్త:***



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రెక్కలు రాలిన పక్షిలా కమలం పార్టీ తయారైంది. అమిత్‌షా రాకముందు జిల్లా బీజేపీ అధ్యక్షుడు పార్టీ మార్పు బీజేపీ పార్టీ సంస్థాగతంగా బలం లేకున్నా నాయకుల్లో మాత్రం వర్గపోరు ఉండటంతోనే ఆయన పార్టీ మారినట్లు తెలుస్తోంది. త్వరలోనే జిల్లాలో మరికొందరు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకోనున్నారు. నాయకుల వర్గ పోరుతో వారి కార్యకర్తలు అయోమయంలో పడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో అమీత్‌షా సభకు ముందు బీజేపీకి షాక్ తగిలింది. ఆ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీజేపీ అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ అలియాస్ చిన్ని తన పదవికి, ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ మేరకు సీఎం కేసీఆర్, ఎమ్మెల్సీ కవితలను హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. తన తండ్రి దివంగత కోనేరు నాగేశ్వరరావు సుధీర్ఘకాలం ఎమ్మెల్యేగా టీడీపీ తరపున సేవలు



అందించారని అన్నారు. అయితే కొత్తగూడెం నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు గెలుపు కోసం కృషి చేయాలని చిన్నిని సీఎం కేసీఆర్, ఎమ్మెల్సీ కవితలు కోరినట్లు తెలుస్తోంది.

**- కేసీఆర్ సంక్షేమ పథకాలకు ఆకర్షితుడినై : కోనేరు సత్యనారాయణ**

తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు నన్ను ఆకర్షితుడిని చేశాయి... అందుకే బీఆర్ఎస్‌లో చేరనున్నట్లు కోనేరు సత్యనారాయణ (చిన్ని) స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గత నెల రోజులుగా బీజేపీ పార్టీలో తనకు గౌరవం దక్కడం లేదని, జిల్లా అధ్యక్షుడిగా ఉన్నా కానీ తనను లెక్క చేయడం లేదని, అందుకే తీవ్ర మనస్థాపానికి గురై పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, జిల్లా అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు చెప్పారు. కలలు కన్న తెలంగాణ కోసం కేసీఆర్ ప్రత్యేక కృషి చేస్తున్నారని, తెలంగాణలో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే కేసీఆర్ మళ్లీ రావాలని అన్నారు. ఓట్లు విడిపోతే కాంగ్రెస్ బలపడితే తెలంగాణకు నష్టం అవుతుందని, కేసీఆర్‌కు అండగా నిలబడటం కోసం బీఆర్ఎస్‌లో చేరికకు నిర్ణయం తీసుకున్నట్లు ఆయన చెప్పారు. నమ్మి వచ్చే కార్యకర్తలకు అండగా ఉంటానని, పార్టీలో సముచిత స్థానం ఉంటుందని, కాంగ్రెస్‌లో గ్రూపులు ఉన్నాయని, బీఆర్ఎస్‌లో పటిష్ట నాయకత్వం ఉందని అన్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలకు షెడ్డును నిర్మించాలి

***కొత్తగూడెం, ఆగస్టు 22 - ప్రభాతవార్త:***



గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సత్తుపల్లి పీవీఎస్ కాలనీలో ఉన్న ఓపెన్ స్టేజీపై షెడ్డును నిర్మించాలని ఏరియా జీఎంను టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ కోరారు. సింగరణి క్వార్టర్లలో నివసిస్తున్న సింగరేణి ఉద్యోగులు, కుటుంబ సభ్యులు శుభకార్యాలు నిర్వహించుకునేందుకు ఏర్పాటు చేసిన ఓపెన్ స్టేజీపై షెడ్డు నిర్మించాలని, 2023 గణపతి ఉత్సవాలు నిర్వహించేందుకు భక్తులు అనేక ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉందని, ప్రస్తుతం వర్షాకాలం అయినందున వర్షాలు పడటంతో ఇబ్బంది అవుతుందని, షెడ్డు నిర్మించాలని అన్నారు. ఇందు జీఎం సానుకూలంగా స్పందించి షెడ్డూ నిర్మిస్తామని అన్నారు.

## తృతీయ సోఫాన్ టెస్టింగ్ క్యాంపులో మేరీ మట్టి - మేరా దేశ్ కార్యక్రమం

***కొత్తగూడెం, ఆగస్టు 22 - ప్రభాతవార్త:***

ఆజాదికా అమృత్ మహోత్సవ్ ముగింపు కార్యక్రమంలో భాగంగా భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు మేరీ మట్టి... మేరా దేశ్ కార్యక్రమంలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సింగరేణి హెడ్ క్వార్టర్స్ చిల్డ్రన్స్ పార్కులో జరిగే ఆరు రోజుల తృతీయ సోఫాన్‌లో బాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏజీఎం పర్సనల్ కే.శ్రీనివాసరావు హాజరై అందరి చేత మేరీ మట్టి.. మేరా దేశ్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం అందరి నుంచి మట్టిని సేకరించారు. ఈ కార్యక్రమంలో డీవైపీఎంలు శివకుమార్, కిరణ్‌కుమార్, పీఏ వరప్రసాద్, ఎంసీ పాస్‌నెట్, ఇజాజ్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



# వీఆర్‌ఏలకు మిషన్ భగీరథ సహాయకులుగా శిక్షణ కార్యక్రమం



**కొత్తగూడెం, ఆగస్టు 22 - ప్రభాతవార్త:**

జిల్లాలోని పాల్వంచ మండలం తోగ్గూడెం డబ్ల్యూటీపీలో రెవెన్యూశాఖ నుంచి వచ్చిన వీఆర్‌ఏలకు మిషన్ భగీరథ శాఖ సహాయకులుగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మిషన్ భగీరథ శాఖలో నిర్వహించాల్సిన విధుల గురించి నీటిని శుద్ధి చేసే ప్రక్రియ గురించి, వాటర్ ట్యాంకుకు బ్లీచింగ్ చేసే విధంగా గురించి క్షుప్తంగా వివరించారు. ఈ కార్యకమ్రంలో సీఈ శ్రీనివాస్, ఎస్ఈ సదాశివకుమార్, ఈఈలు తిరుమలేష్, నళిని, మిషన్ భగీరథ గ్రిడ్ ఇంట్రా విభాగాల నుంచి డీవై ఈఈలు, ఏఈఈలు, నీటి నాణ్యత ప్రమోగశాల కన్సల్టెంట్, ల్యాబ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాచైతన్య సభ అన్ని వర్గాల ప్రజలు విజయవంతం చేయాలి: ఎడవల్లి



**పాల్వంచ, ఆగస్టు 22 - ప్రభాతవార్త:**

ప్రజా చైతన్య సభను అన్నివర్గాల ప్రజలు విజయవంతం చేయాలని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ అన్నారు. మోడీ చెప్పే మాటలు నమ్మవద్దని, చెప్పే మాటలు వేరు చేసే పనులు వేరని అన్నారు. ధనిక తెలంగాణని అప్పులు రాష్ట్రంగా సీఎం కేసీఆర్ మార్చారని దుయ్యబట్టారు. జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సిట్టింగ్‌లకు సీట్లు కేటాయించి అవినీతికి మద్దతు తెలిపినట్లు సీఎం ప్రవర్తించారని అన్నారు. ఈ విషయాన్ని ప్రజాచైతన్య సభల్లో ప్రజల మధ్యలో ఉంచుతామంటూ కాంగ్రెస్ పార్టీ ధీటుగా బుద్ది చెప్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జలీల్, నూకల రంగారావు, గద్దల రమేష్, చాంద్‌పాషా, బద్ది కిషోర్, చంద్రగిరి సత్యనారాయణ, బత్తుల వెంకటేశ్వరరావు, సాంబయ్యలు పాల్గొన్నారు.

# మహిళా ఉద్యోగులను నిర్లక్ష్యం చేస్తే కేసీఆర్‌కు పతనం తప్పదు

**కొత్తగూడెం టౌన్, ఆగస్టు 22 - ప్రభాతవార్త:**



మహిళా ఉద్యోగులను, వారి ఉద్యమాలను నిర్లక్ష్యం చేస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పతనం తప్పదని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సింగు నరసింహారావు, సీతామహాలక్ష్మిలు హెచ్చరించారు. ఏఐటీయూసీ పిలుపు మేరకు క్రబదీనదకరణ డిమాండ్లపై సెకండ్ ఏఎన్ఎంలు చేస్తున్న సమ్మె శిబిరాన్ని వారు సందర్శించి సంఘీభావం తెలిపారు. వారం రోజులుగా తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం చట్టబద్ధంగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం చూసీచూడనట్లుగా వ్యవహరించడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో నరాటి ప్రసాద్, మల్లికార్జున్, పద్మ, లక్ష్మి, మణి తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసిన యువ నాయకుడు

**జూలూరూడు, ఆగస్టు 22 - ప్రభాతవార్త:**



కొత్తగూడెంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగికి అత్యవసర పరిస్థితుల్లో జూలూరుపాడుకు చెందిన ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన న్యాదర్శి నాగుల్‌మీరా రక్తదానం చేసి ఆదుకున్నాడు. జిల్లాలోని వెంకటాపురం గ్రామానికి చెందిన నిరోషా అనే మహిళకు గుండెకు రక్త సరఫరా సరిగా లేకపోవడంతో బ్లడ్ అవసరమైంది. ఓ నెగిటీవ్ బ్లడ్‌లభించకపోవడంతో ఖమ్మంలో ఏఆర్ఎస్ఐగా పనిచేస్తున్న సతీష్ సదరు నాగుల్‌మీరాకు ఫోన్ చేసి అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగికి బ్లడ్ కావాలని చెప్పడంతోఆయన స్పందించారు. వెంటనే రక్తదానం చేశారు.

# ఎవరు పార్టీని వీడినా ఎలాంటి నష్టం లేదు: కేవీ రంగాకిరణ్

**కొత్తగూడెం, ఆగస్టు 22 - ప్రభాతవార్త:**

జాతీయ పార్టీ అయిన బీజేపీ నుంచి ఎవరు వెళ్లిపోయినా ఎలాంటి నష్టం లేదు. ఒక వ్యక్తి పార్టీని వీడితే పార్టీకి వచ్చే నష్టం అంటూ ఏమీ ఉండదు. కార్యకర్తలు మనోనిబ్బరాన్ని కోల్పోరు. పార్టీ పటిష్టత కోసం పనిచేస్తారు. బీజేపీ జాతీయ పార్టీ. విశ్వ వ్యాప్తంగా బీజేపీకి ఉన్న పేరు ఏ పార్టీకి లేదు. కేంద్ర అధినాయకత్వం సూచనలతో రాష్ట్ర అధినాయకత్వం మాకు ఏ పని అప్పగిస్తే ఆ పనిని చేయడానికి సిద్దంగా ఉన్నాం. అధినాయకత్వం అడుగుజాడల్లో నడిచే వారికి పార్టీ ఎప్పుడు విడిచిపెట్టదు. మాకు ఎలాంటి ఇబ్బంది లేదు అంటూ బీజేపీ నాయకులు రంగా కిరణ్ అన్నారు.

# అధినాయకత్వం అడుగుజాడల్లోనే నడుస్తాం: పొనిశెట్టి

**కొత్తగూడెం, ఆగస్టు 22 - ప్రభాతవార్త:**

కార్యకర్తలు ఎవరూ అధైర్యపడొద్దు... మనకు అధినాయకత్వం అండగా ఉంది. అధినాయకత్వం ఏం సూచిస్తుందో అదే చేయాలి. ఎవరో పార్టీని వీడితే బాధపడే వారుఎవరు ఉండరు. మధ్యలో వచ్చిన వారు మధ్యలోనే పోతారు. అలాంటి వారిని చూసి ఎవరూ బాధపడొద్దు. పార్టీకోసం పనిచేసే వారికి తగిన గుర్తింపు ఉంటుంది. కేవలం పదవి కోసం పార్టీలో చేరే వారు ఇలానే వెళ్లిపోతారు. అధినాయకత్వ సూచనలతో పార్టీ బలోపేతం కోసం అందరం కలిసి కట్టుగా పనిచేద్దాం అంటూ బీజేపీ అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు.

# వీరయ్యకు ప్రశంసాపత్రం

**పాల్వంచ, ఆగస్టు 22 - ప్రభాతవార్త:**



స్వేరో అనే పదం ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీలో చోటు సంపాదించుకున్న సందర్భంగా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ చేతుల మీదుగా చిలకబత్తిని వీరయ్య స్వేరో ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. స్వేరోస్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపక సభ్యుడిగా ఉండి గత 11 సంవత్సరాలుగా వివేష సేవలు చేసినందుకు గాను ఆయనకు ఈ ప్రశంసా పత్రం అందించారు.




# న్యూ మెగా ఫ్యాన్స్ ఆధ్వర్యంలో రక్తదానం

**పాల్వంచ, ఆగస్టు 22 - ప్రభాతవార్త:**



పాల్వంచలో మంగళవారం చిరంజీవి జన్మదిన వేడుకలు న్యూ మెగా ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఖాసీం ఆధ్వర్యంలో రక్తదానం చేశారు. అకిల భారత చిరంజీవి యువత పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిలో రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్సై రాము పాల్గొని ఈ శిబిరాన్ని ప్రారంభించారు. సుమారు 50 మంది అభిమానులు రక్తదానం చేశారు. డాక్టర్ ముక్కంటేశ్వరరావు, డాక్టర్ సోమరాజు దొర, డాక్టర్ సింధు, సతీష్; సైదులు, సింధు తపస్వీ, చింతా నాగరాజు. జనసేన నాయకులు రాంబాబు, రోషయ్య, రెడ్డి నవీన్, శివ, నాగరాజు, మోలా రహీం, మసేత్తాన్, రసూల్, మీరావలి దేవా, మెగా అభిమానులు పాల్గొన్నారు.

# కోనేరు చిన్ని...- బీజేపీ పార్టీకి రాజీనామా

**కొత్తగూడెం, ఆగస్టు 22 - ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలో అమీత్‌షా సభకు ముందు బీజేపీకి షాక్ తగిలింది. ఆ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీజేపీ అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ అలియాస్ చిన్ని తన పదవికి, ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ మేరకు సీఎం కేసీఆర్, ఎమ్మెల్సీ కవితలను హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. తన తండ్రి దివంగత కోనేరు నాగేశ్వరరావు సుధీర్ఘకాలం ఎమ్మెల్యేగా టీడీపీ తరపున సేవలు అందించారని అన్నారు. అయితే కొత్తగూడెం నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు గెలుపు కోసం కృషి చేయాలని చిన్నిని సీఎం కేసీఆర్, ఎమ్మెల్సీ కవితలు కోరినట్లు తెలుస్తోంది.

# రెండవ ఏఎన్‌ఎంల దీక్షకు మద్దతు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**భువనగిరి ప్రభాతవార్త:**

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద గత 18 రోజులుగా దీక్ష చేస్తున్న రెండవ ఏఎన్ఎంలకు మంగళవారం భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్, పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ సంఘీభావం తెలిపారు. ముందుగా ఏఎన్ఎంల జిల్లా అసోసియేషన్ బాధ్యులు ఇరువురు నాయకులకు వినతిపత్రాలు సమర్పించి, వారి సమస్యలను అడిగి తెలియజేసిన అంనతంర పంజాల రామాంజనేయులు గౌడ్, పోత్నక్ ప్రమోద్‌కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఔట్సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులు అనేవారే ఉండరని, ఇంటికో ఉద్యోగం ఇస్తానని గొప్పలు చెప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్నవారికి జీతాలు ఇవ్వక రెగ్యులర్ చేయక వేధిస్తూ, వారి జీవితాలతో ఆడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఆయంలో కచ్చితంగా రెండవ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేస్తామని, కాంగ్రెస్ పార్టీ పక్షాన రెండవ ఏఎన్ఎంల పోరాటానికి పూర్తి మద్దతు ఇచ్చి, మీ పక్షాన పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఈరపాక నరసింహ, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సి విభాగం అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, బండారు ఆగమయ్య గౌడ్, యువజన నాయకులు ముచ్చాల మనోజ్, జువ్వగాని శ్రీధర్, సాల్వేర్ ఉపేందర్, ఎండి.శానూర్ తదితరులు పాల్గొన్నారు.

# గులాబీ గూటికి చేరిన కోనేరు చిన్ని

**- కమలం పార్టీకి చిన్ని గుడ్ బాయ్ - సీఎం కేసీఆర్‌తో ప్రత్యేక భేటీ**



**కొత్తగూడెం, ఆగస్టు 22 - ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన కొత్తగూడెంకు చెందిన దివంగత మాజీ మంత్రి కోనేరు నాగేశ్వరరావు తనయుడు కోనేరు చిన్ని అలియాస్ సత్యనారాయణ గులాబీ గూటికి చేరారు. బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా ఉన్న ఆయన తన పదవికి, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ మేరకు బీఆర్ఎస్ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌తో గత రాత్రి భేటీ అయినట్లు తెలిసింది. గతంలో కొత్తగూడెం నుంచి ఆయన టీడీపీ అభ్యర్థిగా పోటీ చేశారు. ఆయనకు నియోజకవర్గంపై మంచి పట్టు ఉంది. డైనమిక్ లీడర్‌గా పేరు, అనుచరగణం ఉన్నారు. గత ఎన్నికల తర్వాత ఆయన బీజేపీలో చేరారు. ప్రస్తుతం బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా ఉంటూ పార్టీలో తనకు ఎలాంటి గుర్తింపు ఇవ్వడం లేదని, సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేసి ఆకర్షితుడినై కారెక్కుతున్నట్లు చిన్ని స్పష్టం చేశారు. కొత్తగూడెంలోనే కాకుండా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మంచి సంబంధాలు, బందుగణం ఉంది. అందరిని కలుపుకొని పోయే మనస్తత్వం, మంచి నాయకుడిగా పేరు ఉండటంతో కేసీఆర్ దృష్టి ఆయనపై పడింది. దీంతో ఆపరేషన్‌లో భాగంగా నేరుగా హైదరాబాద్ నుంచే ఆయనను ప్రగతి భవన్‌కు పిలిపించుకొని చర్చలు జరిపారు. ఆయన భవిష్యత్‌కు కేసీఆర్ హామీ ఇవ్వడంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు ఆయన బహిర్గతం చేశారు. ఇప్పుడు చిన్ని బీఆర్ఎస్‌లో చేరనుండటంతో ఎవరైనా సరే బీఆర్ఎస్ గెలుపు ఖాయమనే అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

# ఓటర్లు తమ ఓటర్‌కార్డులలోని తప్పులను సవరణ చేసుకోవాలి

**- పినపాక ఎలెక్టర్ అధికారి, ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**



**భద్రాచలం ప్రభాతవార్త:** ఓటర్ల జాబితాలో అర్హత 1-10-23 ప్రకారం చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్, ఎలక్షన్ కమిషన్ ఇండియా వారి ఆదేశానుసారం 1960 ఓటర్ల రిజిస్ట్రేషన్ నియమావళిని అనుసరించి ఫోటో ఓటర్ల జాబితాలను తయారు చేసి తనిఖీ నిమిత్తం దాని ప్రతి సంబంధిత తహసిల్దార్, సహాయ ఓటర్ల నమోదు అధికారి కార్యాలయంలోనూ, ఎన్నికల కేంద్రంలోనూ అలాగే ఐటీడీఏ కార్యాలయంలో అందుబాటులో ఉంచబడినదని 110 పినపాక నియోజకర్గం ఎలెక్టర్ అధికారి, భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ అన్నారు. మంగళవారం ఐటీడీఏ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో వివిధ పార్టీల ప్రజాప్రతినిధులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పినపాక నియోజకవర్గంలోని ఓటర్లు వారి కుటుంబాలలోని సభ్యుల యొక్క ఓటర్లకు సంబంధించిన జాబితాలో ఏమైనా సవరణలు ఉంటే సంబంధిత ఫారాలలో పూరించి వారి దగ్గరలో ఉన్న తహసిల్దార్ కార్యాలయంలో గాని సంబంధిత సహాయ ఓటర్ల నమోదు అధికారి కార్యాలయంలో గాని సమర్పించాలని ఆయన అన్నారు. ఈ జాబితాలో పేరును చేర్చుకొనుట గురించి అభ్యర్ధన ఉన్నట్లయితే లేదా పేరును చేర్చడంపై ఏదైనా ఆక్షేపణ ఉన్నట్లయితే లేదా జాబితాలో నమోదైన వివరాలను సరిదిద్దుకునేందుకు లేదా ఓటర్ల జాబితాలో పేరు నమోదు కొరకు ఆ అభ్యర్థనను లేదా ఆక్షేపణనుగా ఐటీడీఏ కార్యాలయంలో గాని సంబంధిత తహసిల్దారు, సహాయ ఓటర్ల నమోదు అధికారి కార్యాలయంలో గాని లేదా నిర్ణీత ఎన్నిల కేంద్రంలోని స్థానంలో గాని సమర్పించాలని, ఫారం ఆరు ద్వారా ఓటర్లు నమోదు చేసుకోవాలని, ఫారం 7 ద్వారా చనిపోయిన వారి ఓట్లు తొలగించడం జరుగుతుందని, ఫారం 8 ద్వారా సరవణాలు చేసుకోవాలని, దీనికి సంబంధించిన ఫారాలు మీసేవ సెంటర్ల గాని, స్థానిక ఏఈఆర్ఓ కార్యాలయంలో గాని, స్థానిక బిఎల్ఓ దగ్గర గాని అందుబాటులో ఉంటాయని, వీటిని 19 సెప్టెంబర్ 2023లోగా సమర్పించాలని ఆయన అన్నారు. ప్రస్తుతం పినపాక నియోజకవర్గం సంబంధించిన 241 పోలింగ్ స్టేషన్‌లో ఓటర్ల జాబితా పబ్లిష్ చేయడం జరిగిందని, ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఓటర్ హెల్ప్ లైన్ ద్వారా సరిచేసుకోవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఆర్ఓ రాఘవరెడ్డి, పినపాక నియోజకవర్గంలోని వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుకుల శంకుస్థాపన చేసిన మంత్రి పువ్వాడ



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** ఖమ్మం నగరంలో పలు డివిజన్‌లలో రూ. 2.10కోట్లతో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ శంకుస్థాపన చేశారు. ఖమ్మం నగరం 18వ డివిజన్ శ్రీరాం నగర్ రోడ్ నెం.5లో రూ.కోటితో నిర్మించనున్న సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు మంత్రి పువ్వాడ శంకుస్థాపన చేశారు. 31వవ డివిజన్ గ్రైన్ మార్కెట్ ఎదురుగా రూ.70లక్షలతో నిర్మించనున్న సీసీ సైడ్ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 33వ డివిజన్ గాంధీనగర్‌లో రూ.40లక్షలతో నిర్మించనున్న సీసీ డ్రైన్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఖమ్మం నగరాభివృద్ధి నా బాధత, కర్తవ్యం అని అన్నారు. ఖమ్మం నగరం అభివృద్ధిలో రాష్ట్రంలో ముందంజలో ఉందని, ఇంకా చేపట్టాల్సిన పనులు చాలా ఉన్నాయని, నా మదిలో అనేక కొత్త ఆవిష్కరణలు, కొత్త పనులు చేపట్టాల్సి ఉందని వివరించారు. వాటన్నిటిని పూర్తి చేయాలంటే మళ్ళీ బీఆర్ఎస్ ప్రభుత్వంకు తమ ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఇప్పటికే నగర స్వరూపాన్ని మర్చేశామని ఇంకా మిగిలి ఉన్నది కూడా పూర్తి చేస్తే తన బాధ్యత నెరవేరుతుందన్నారు.

# ప్రభుత్వాసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు జీతాలు చెల్లించాలి

**- ఐఎఫ్‌టియు, సిఐటియు ధర్నా**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** ఖమ్మం గవర్నమెంట్ హాస్పటల్‌లో వివిధ రంగాల్లో 259 మంది కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారని, వీరికి ప్రతినెల 5వ తారీఖులోపు జీతాలు చెల్లించవలసిన కాంట్రాక్టర్ 20 రోజులు దాటినా చెల్లించకపోవడంతో కార్మిక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామయ్య, సిఐటియు జిల్లా నాయకులు వై.విక్రమ్‌లు ఆరోపించారు. ఇప్పటికైనా జిల్లా అధికాఉలు వెంటనే జోక్యం చేసుకొని జీతాలు ఇవ్వకుంటే నిరవధిక పనులు బంద్ పెడతామని వారన్నారు. సదరు కాంట్రాక్టర్ ఈనెల 28, 29లోపు జీతాలు చెల్లిస్తానని పిఎఫ్, ఈఎస్ఐ నెంబర్లు ఇస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ హామీ ద్వారా ధర్నాని విరమించామని, కావున హామీని అమలు చేయకుంటే భవిష్యత్తులో ఆందోళన నిర్వహిస్తామని వారు తెలియజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఐఎఫ్‌టియు ఖమ్మం ఏరియా కార్యదర్శి కే.శ్రీనివాస్, అంబేద్కర్, జగదీష్, అశోక్, సీతారాములు, రమణ, రాములమ్మ, నాగమణి, సామ్రాజ్యం, స్వాతి, రమాదేవి, షైన్ హాజ్, మంగ, జ్యోతి పాల్గొన్నారు.

# రక్తదానంపై ఆవశ్యకతను పెంచిన ఘనత మెగాస్టార్ చిరంజీవిదే..

**- చిరంజీవి ట్రస్ట్ ద్వారా చేస్తున్న కార్యక్రమాలు ఆదర్శనీయం**

**- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ**

**- మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన పువ్వాడ**





**ఖమ్మం, ప్రభాతవార్త:** మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజు సందర్భంగా అఖిల భారత చిరంజీవి యువత మెగా టీమ్ నాయకులు రుద్రగాని ఉపేందర్ ఆధ్వర్యంలో మంగళవారం ఖమ్మం వర్తక భవనంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంను మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి తినిపించి, మెగాస్టార్ చిరంజీవికి మంత్రి పువ్వాడ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ .. అన్నయ్య చిరంజీవి అంటే నాకు ఎంతో ఇష్టమని, చిరంజీవికి నేను అంటే కూడా చాలా ఇష్టమని, చిరంజీవి నన్ను ఎప్పుడు తప్పుడు గానే భావించారని, మా ఇంట్లో శుభకార్యాలు జరిగినప్పుడు నా కొడుకు పెండ్లికి కుటుంబసమేతంగా వచ్చి ఆశీర్వదించారని అన్నారు. చిరంజీవి బ్లడ్ డోనేషన్ క్యాంపును ఏర్పాటు చేసి కొన్ని దశాబ్దాలుగా విజయవంతంగా నడుతున్నారని, కొన్ని వేల మందికి రక్తదానం చేసే కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్ళారని, నేత్రదానం కార్యక్రమాన్ని కూడా ముందుకు తీసుకెళ్ళారని, సామాజిక సేవలో చిరంజీవి బ్లడ్ బ్యాంక్, చిరంజీవి ట్రస్ట్ ద్వారా చేసిన కార్యక్రమాలు ఆదర్శనీయమని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రక్తదానానికి సంబంధించి చిరంజీవి తీసుకొచ్చినంత ఆవశ్యకత ఎవ్వరూ కూడా తీసుకురాలేదని అన్నారు.

# అధికారులు సమయపాలన పాటించాలి

**- కలెక్టరేట్‌లో పలు కార్యాలయాలు ఆకస్మికంగా తనిఖీ**

**- అదనపు కలెక్టర్ మదుసూదన్ నాయక్**

**ఖమ్మం, ఆగస్టు 22, ప్రభాతవార్త:** జిల్లా కార్యాలయాల సిబ్బంది అధికారులు సమయపాలన పాటించాలని అదనపు కలెక్టర్ డి మదుసూదన్ నాయక్ అన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్ నూతన కలెక్టరేట్‌లోని కలెక్టరేట్ సిబ్బంది, కిరార్డురూమ్, , భూసేకరణ విభాగం దేవాదాయ, ఖజనా, వ్యవసాయ శాఖల కార్యాలయాల ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా కార్యాలయాలను పరిశీలించి సిబ్బంది హాజరును పరిశీలించారు. విధులకు గైర్హాజరైతే ముందస్తు అనుమతి పొందాలని, ముందస్తు అనుమతి లేకుండా గైర్హాజరు అయితే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, మెరుగైన సేవలు అందించాలని అదనపు కలెక్టర్ అన్నారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి పువ్వాడ

## నేటి వరకు మొత్తం 5263 చెక్కులు పంపిణీ




**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
వివిధ అనారోగ్య కారణాలతో చికిత్స అనంతరం సీఎంఆర్ఎఫ్‌కి దరఖాస్తు చేసుకుని మంత్రి పువ్వాడ సిఫారసు మేరకు మంజూరైన చెక్కులను వీడీఓస్ కాలనీలోని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తన క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఇప్పటివరకు 5262 చెక్కులకు గాను రూ. 22.37కోట్ల విలువైన చెక్కులు అందజేయడం సంతోషంగా ఉందని మంత్రి పువ్వాడ పేర్కొన్నారు.

**ఎల్ఎల్ఆర్ పంపిణీ చేసిన మంత్రి పువ్వాడ**
పువ్వాడ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విజయవంతంగా కొనసాగుతున్న డ్రైవింగ్ లైసెన్స్‌లను మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ వీడీఓస్ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని వారి కోసమే తను స్వయంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. దాదాపు 10వేల మందికి ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ మేళాను ఏర్పాటు చేశామని వివరించారు. నేటి వరకు 4 వేల మందికి ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్(ఎల్ఎల్ఆర్)లు ఇవ్వడం సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, ఆర్‌టీఓ తోట కిషన్‌రావు, జిల్లా ఆర్‌టీఏ మెంబర్ వల్లభనేని రామారావు, కార్పొరేటర్‌లు దండా జ్యోతిరెడ్డి, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, ధనాల శ్రీకాంత్, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు తాజ్‌ఉద్దీన్, పాలడుగు పాపారావు, తోట వీరభద్రం, దడాల రఘు తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులకు సకాలంలో సరుకులు అందించాలి

## ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు ఖచ్చితంగా దుకాణాలు తెరిచి ఉంచాలి...

## అదనపు కలెక్టర్ డి మధుసూదన్ నాయక్

**ఖమ్మం, ఆగస్టు 22, ప్రభాతవార్త:**
ప్రజా పంపిణీ వ్యవస్థలో చౌక ధర దుకాణాల ద్వారా వినియోగదారులకు సకాలంలో సరుకులు అందించాలని అదనపు కలెక్టర్ డి మధుసూదన్ నాయక్ అన్నారు. మంగళవారం స్థానిక జడ్పీ సెంటర్, చర్చి కాంఫౌండ్ , ప్రకాష్‌నగర్‌లలోని చౌక ధరల దుకాణాలను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాలలో నిర్వహించే స్టాక్ రిజిస్టర్లు, స్టాక్ తెలిపే బోర్డులు బయోమెట్రిక్ ఈ పాస్ యంత్రాలను పరిశీలించారు. సమయ పాలన పాటించాలని ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 12గంటల ఖచ్చితంగా దుకాణాలు తెరిచి ఉండాలని ఆయన తెలిపారు. ప్రతి షాపులో ఆర్డీవో చే జారీ చేసిన ఆథరైజేషన్ సర్టిపికెట్ ప్రదర్శించాలన్నారు.





మూసిఉన్న ఆథరైజేషన్ సర్టిఫికెట్ ప్రదర్శించని దుకాణాలను షోకాజ్ నోటీసు జార చేసినట్లు ఆయన తెలిపారు. ఆకస్మిక తనిఖీలు చేయనున్నట్లు నిబంధనలు పాటించని దుకాణాలపై చర్యలు చేపట్టనున్నట్లు అదనపు కలెక్టర్ అన్నారు. ఈసందర్భంగా పౌరసరఫరాల డీటీ సురేందర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌కు అభినందనలు తెలిపిన జిల్లా టీఎన్‌జీవో



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
టీఎన్జీవో యూనియన్ జిల్లా అధ్యక్షులు షేక్. అఫ్జల్ హాసన్, కార్యదర్శి ఆర్‌విఎస్ సాగర్‌ల అధ్యక్షతన విడిఓఎస్ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం జిల్లా మంత్రి, అభివృద్ధి ప్రధాత పువ్వాడ అజయ్‌కుమార్‌కు బిఆర్ఎస్ పార్టీ సీఎం కేసీఆర్ మూడవసారి ఎమ్మెల్యే అభ్యర్ధిగా పార్టీ టిక్కెట్ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలు అందజేసి, శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వంతో ఉద్యోగులది పేగు బంధం అని, దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తుందని, జిల్లాలో టీఎన్‌జీఓ సంఘం పనితీరు బావుందని, ప్రతి చిన్న కార్యక్రమంలో ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొనడం మంచి పరిణామనం అని, వారికీ తన పూర్తి సహకారం అందిస్తానని అన్నారు. అనంతరం అఫ్జల్ హసణ్ మాట్లాడుతూ.. మరోసారి అజయకుమార్‌ని, వారితో పాటు జిల్లానుంచి పోటీ చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకునే బాధ్యత ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జిఎస్. ప్రసాద్‌రావు, డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు హాకీమ్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బిక్కు, టౌన్ అధ్యక్షులు నాగుల్ మీరా, కట్టా నవీన్, వైస్ ప్రెసిడెంట్ వై. శ్రీనివాసరావు, ట్రెజరర్ భాగం పవన్, మెడికల్ ఫోరం అధ్యక్షులు బుద్ధా రామకృష్ణ, మహిళా విభాగం జిల్లా అధ్యక్షులు శాబాసు జ్యోతి, కార్యదర్శి స్వప్న, వైరా యూనిట్ ప్రెసిడెంట్ స్వప్న, జిల్లా ఉపాధ్యక్షురాలు ఏ. జ్యోతి, హౌస్ బిల్డింగ్ సొసైటీ చీఫ్ ప్రమోటర్ నీరుకొండ చంద్రశేఖర్, రూరల్ యూనిట్ అధ్యక్షులు వెంకటరెడ్డి, నేలకొండపల్లి అధ్యక్షులు లవణ్, రఘునాధపాలెం అధ్యక్షురాలు సాయి శిరిణ్మయి తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ అవకాశం కల్పించిన పార్టీలకే ముదిరాజ్‌లు అండగా ఉంటారు

## కేసీఆర్ ప్రకటించిన జాబితాలో ముదిరాజ్‌లకు అన్యాయం

## విలేకరుల సమావేశంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు రావుల హన్మంతరావు

**ఖమ్మం, ఆగస్టు 22, ప్రభాతవార్త :**
పోరాడి సాధించుకున్న తెలంగాణలో బీసీలలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్‌లపై రాజకీయ కక్ష తగదని, ఏ రాజకీయ పార్టీ అయితే ముదిరాజ్‌లకు రాజకీయ అవకాశాలు ఇస్తుందో ఆ పార్టీకి ప్రాధాన్యత కల్పించి గెలిపించుకుంటామని తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు రావుల హన్మంతరావు ముదిరాజ్ అన్నారు. మంగళవారం ఖమ్మం ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు రావుల హన్మంతరావు ముదిరాజ్ మాట్లాడుతూ.... పోరాడి సాధించుకున్న తెలంగాణలో బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని , అగ్రకులాల వారికి 50శాతం కంటే ఎక్కువ సీట్లు కేటాయించి 85శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీలకు తక్కువ సీట్లు కేటాయించడం ఎంత వరకు సమంజసమన్నారు. ఓట్లు వేయడానికి కానీ సీట్లు ఇవ్వడానికి పనికిరావని విమర్శించారు. అడుక్కునే స్థాయిలో ఉన్నంతకాలం అట్టడుగు స్థాయిలోనే ఉంచుతామన్నారు. తెలంగాణ సాధనలో




13మంది ముదిరాజ్ బిడ్డలు అమలరులయ్యారని, పోలీస్ కృష్ణ అన్నను ఏ మాత్రం గుర్తించడం లేదన్నారు. కేసీఆర్ ప్రకటనలో ఒక్క ముదిరాజ్ కూడా లేకపోవడం దారుణమన్నారు. బీసీలలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్‌లను విస్మరిస్తే తగిన గుణపాఠం తప్పదన్నారు. ఏ రాజకీయ పార్టీ అయితే ముదిరాజ్‌లకు సీట్లు కేటాయిసుతనందో ఆ పార్టీలను ఆదరించి గెలిపించుకుంటామని పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ముదిరాజ్‌లు ఐక్యంగా ఉండి సమస్యల సాదనకు కలసి రావాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో యూనియన్ నాయకులు కొప్పెర జానకిరాములు పగడాల అనంతరాములు, బొమ్మకంటి సైదులు, దంతాల కేశవరావు, పడిశనబోయిన రమేష్, చింతల వెంకన్న, వెంగంపల్లి సురేష్, పొన్నెబోయిన సాయి, కుడితి సురేష్, దంతాల నర్సింహారావు పాల్గొన్నారు.




# పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, రియంబర్స్మెంట్‌ను వెంటనే విడుదల చేయాలి

## పీడీఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.మస్తాన్




**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
మంగళవారం నల్లగొండ పట్టణంలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద పీడీఎస్‌యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మయూరి సెంటర్ నుండి జడ్పీ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్‌యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.మస్తాన్ పాల్గొని, మాట్లాడుతూ.. పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్ధులు 16 లక్షల మంది పైగా ప్రభుత్వం చెల్లించే ఫీజు రియంబర్స్మెంటు, స్కాలర్షిప్‌లపై ఆధారపడి ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారని అన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్లను అందించకపోవడంతో అనేకమంది విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని తెలిపారు. ప్రభుత్వం అనేక కొత్త హామీలనిస్తూ ప్రజలు మభ్య పెడుతుందని, విద్యార్థులను పట్టించుకోవడం లేదని, విద్యార్థి సంక్షేమాన్ని తుంగలో తొక్కిందని ఏద్దేవా చేశారు. తక్షణమే తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ విద్యాసంస్థల్లో కనీసం మౌలిక సదుపాయాలు కల్పించి విద్యారంగాన్ని మెరుగుపరచాలని రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలని, 5,135 కోట్లకుపైగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో వచ్చే ఎన్నికల్లో ప్రభుత్వానికి సరైన గుణపాఠం చెబుతామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యూ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు క్రాంతి, జిల్లా కమిటీ సభ్యులు సాగర్, ఆర్‌కె. గోపి, ఉదయ్, వంశీ, సాయి, పావని, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# స్టాప్ నర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి

**ఖమ్మం, ఆగస్టు 22, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 10 సంవత్సరాల కాలంలో మొట్ట మొదటిసారిగా ఎక్కువ మొత్తంలో 5204 స్టాఫ్ నర్స్ పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చి ఆగస్టు 2న పరీక్ష నిర్వహించారని, ఆ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని స్టాఫ్ నర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఇస్లావత్ మురళి అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం స్టాఫ్ నర్స్‌ల నియామకం కొరకు నిర్వహించిన పరీక్షా ఫలితాలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా 1827 స్టాప్ నర్సుల నియామకం కొరకు మరొక నోటిఫికేషన్ ఇచ్చారని దానికి మరో పరీక్ష నిర్వహించకుండా ఆగస్టు 2న పరీక్ష రాసిన వారిలోనే ఈ పోస్టులను కూడా కలపాలని ప్రభుత్వాన్ని కోరారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ స్టాఫ్ నర్స్‌లకు 20 మార్కులు కలపటం సమంజసం కాదని, సీనియారిటీ, వ్రాత పరీక్షలో మార్కుల ఆధారంగానే పోస్టులను నింపాలని డిమాండ్ చేశారు. కరోనా టైంలో ప్రభుత్వం అవకాశం కోసం స్టాప్ నర్స్‌లను నియమించుకోని తర్వాత తొలగించటం దుర్మార్గమన్నారు. ప్రైవేట్ ఆస్పత్రిలలో అనేక సవత్సరాలుగా తక్కువ వేతనానికే పనిచేస్తున్నామని, తమకు కుటుంబం, పిల్లలు ఉన్నారని ప్రభుత్వం మా సమస్యను అర్దం చేసుకొని న్యాయం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో బి కళ్యాణి, జి వీరకుమారి, బి మణి తదితరులు పాల్గొన్నారు.



# సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

### -అధికారులు, ప్రజాప్రతినిధుల గైర్హాజరు పట్ల ఎంపీపీ అసహనం

*పినపాక, ప్రభాతవార్త, ఆగస్టు 22 :*





మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీపీ గుమ్మడి గాంధీ అధ్యక్షతన మంగళవారం సర్వసభ్య సమావేశం అధికారులు, ప్రజాప్రతినిధుల గైర్హాజరుతో సాదాసీదాగా జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ఎంపీపీ గుమ్మడి గాంధీ పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు సమావేశానికి హాజరు కాకపోడంతో అసహం వ్యక్తం చేశారు. స్థానిక సమస్యలు పరిష్కరించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయం చేసుకుంటూ ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మండలంలో మంజూరై ఇంకా మొదలు పెట్టని అభివృద్ధి పనులు సంబంధిత అధికారులు త్వరగా పూర్తి చేయాలన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ వైద్యులు, వైద్య సిబ్బంది క్షేత్ర స్థాయిలో గ్రామాల్లో తిరిగి ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో డెంగ్యూ, మలేరియా వంటి విష జ్వరాల భారిన పడకుండా ప్రజలను అప్రమత్తం చేస్తూ వైద్య సేవలు అందించాలని సూచించారు. తప్పనిసరిగా గ్రామాల్లో శానిటేషన్, ఫాగింగ్ చేయాలన్నారు. ట్రాక్టర్లతో చెత్త సేకరించి, డ్రైనేజీల్లో మురుగు నీరు లేకుండా పంచాయతీ అధికారులు, సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులు అందేలా ప్రజాప్రతినిధులు అధికారులు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో వైఎంపీపీ కంది సుబ్బారెడ్డి, ఎంపీవో వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు సత్యం, హరీష్, శేఖర్, నాగేశ్వరరావు, నర్సింహారావు, సునిల్, కృష్ణంరాజు, కళ్యాణి, భవతి, ఆయా శాఖల అధికారులు , వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# సెకండ్ ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలి

### మండల రాజకీయ పార్టీల నాయకులు

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 22 :*



సెకండ్ ఏఎన్ఎంలను వెంటనే పర్మినెంట్ చేయాలని, ప్రభుత్వ నోటిఫికేషన్ తక్షణమే రద్దు చేయాలని మణుగూరు మండల పలు రాజకీయ పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం మణుగూరు మండల కేంద్రంలోని సెకండ్ ఏఎన్ఎంల దీక్ష శిబిరం సందర్శించి తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ సెకండ్ ఏఎన్ఎంల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజలు డెంగ్యూ, మలేరియా వంటి విష జ్వరాలతో ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పుడు న్న పరిస్థితిలో వీరి సేవలను ప్రభుత్వం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల రాజకీయ పార్టీల నాయకులు ఆర్.లక్ష్మీనారాయణ, జంగం మోహన్‌రావు, దూర్గ్యాల సుధాకర్, కొడిశాల రాములు, పి.నాగేశ్వ రరావు, అక్కి నర్సింహారావు, సొందె కుటుంబ రావు, సర్వర్, వీరయ్య, ఏఎన్ఎంలు ఇం దిరా, సుమలత, రాధ, సంధ్య, పార్వతి, సుజాత, శాంతకుమారి, ఈశ్వరరాణి పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే రేగా పరామర్శ

*కరకగూడెం,ప్రభాతవార్త:*



మండల పరిధిలోని పలు బాధిత కుటుంబాలను మంగళవారం శాసన సభ్యులు రేగా కాంతారావు, మండల నాయకులతో కలిసి పరామర్శించారు, అనారోగ్యంతో మృతి చెందిన నిట్టా విరయ్య పార్థివ దేహానికి నివాళులర్పించారు,అనంతరం ఇటీవల మెండికుంట వద్ద యాక్సిడెంట్ జరిగి కాలు,చేయ్యి విరిగిన,ఇజహర్, డెంగీ జ్వరంతో ఆనారోగ్యంగా ఉన్న చిట్టీ సతీష్,షేక్ మొహమ్మద్‌లను పరామర్శించారు.వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.వారికి అండగా ఉంటానని తెలిపారు..

## ఎమ్మెల్యే రేగా శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు

*కరకగూడెం,ప్రభాతవార్త:*



పినపాక అసెంబ్లీ అభ్యర్థిగా రేగా కాంతారావును ఎంపికైన సందర్భంగా మంగళవారం మండలంలోని తనస్వంత గ్రామం కుర్ణపల్లి మొదటిసారి రావడంతో మండల బీఆర్ఎస్‌పార్టీ నాయకులు.ప్రజా ప్రతినిధులు,మైనార్టీ నాయకులు,బీసీ నాయకులు రేగా కాంతారావును మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.మిఠాయిలు పంచారు.అనంతరం ముఖ్యమంతి కేసీఆర్‌కు ప్రత్యే కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ.. భద్రాద్రి జిల్లాలోని అన్ని స్థానాలను కైవసం చేసుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేగా కాళిక,సర్పంచులు ఊకే రానాధం,పాయం నర్సింహారావు,పోలెబోయిన నర్సింహారావు,కో ఆప్షన్ సభ్యులు సోందుపాషా,బీఆర్ఎస్ మండల అద్యక్షులు రావుల సోమయ్య,కార్దర్శి బుడగం రాము,నాయకులు అక్కిరెడ్డి వెంకట్‌రెడ్డి పెద్ద రామలింగం,పజల్ హెస్సేన్,బైరిషెట్టి చిరంజీవి,రేగా సత్యనారాయణ.పాయం రాజబాబు,తధితరులు పాల్గొన్నారు..

## నిల్వవున్న నీటిలో గంబూషియా చేపలు విడుదల

*అశ్వాపురం, ఆగస్టు22,ప్రభాతవార్త.*



ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోవున్న నీటిగుంతలలో, చిన్నచిన్న చెరువులల ో లార్వాను తినే గం బూషి యా చేపలను మంగళవారం మండల వైద్యాధికారి డాక్టర్ సంకీర్తన,ఎంపీఓ శ్రీనివాస్ విడుదల చేశారు.మండలంలో మలేరియా,టైఫాయిడ్,డెంగ్యూ జ్వరాలు ప్రబలుతున్న నేపథ్యంలో ప్రజలు నివాసముండే ప్రాంతాలలో నీరు నిల్వలేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వారు తెలిపారు.జగ్గారం నీటిగుం తలలో సర్పంచ్ సున్నం రాంబాబు గంబూషియా చేపలను వదిలారు. తుమ్మలచెరువు,చింతిర్యాలకాలనీలో వైద్యశిబిరాలు ఏర్పాటుచేసి,రాపిడ్ ఫీవర్‌సర్వే నిర్వహించారు.జ్వరంతో బాధపడుతున్న వారి రక్తనమూనాలను సేకరించి ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి పంపించి రిపోర్టుల ఆధారంగా వైద్యాధికారి సంకీర్తన సూచనలమేరకు మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం శాంతమ్మ,హెల్త్ అసిస్టెంట్ రాజేష్,అశ్వాపురం పంచాయతీ సెక్రటరీ కృష్ణచైతన్య,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు యూనిఫాం వితరణ

*అశ్వాపురం,ఆగస్టు22,ప్రభాతవార్త.*

లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు చార్టర్ ప్రెసిడెంట్ పిల్లారిశెట్టి హరిబాబు మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు 40జతల యూనిఫాంలు అందజేశారు. విద్యార్థులు సమాజంలోని అన్నివర్గాలను ఉపయోగించుకొని జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోవాలని ఆకాంక్షించారు.జిల్లా క్యాబినెట్ సెక్రటరీ సాతులూరి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించడం తోపాటు దానధర్మాలు చేయడం అలవర్చుకోవాలన్నారు.రీజనల్ చైర్మన్ జి రాజయ్య మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ జిల్లా గొప్పవ్యక్తులు ఒకే వేదికను పంచుకోవడం శుభపరిణామమన్నారు.జోనల్ చైర్మన్ కృష్ణమోహన్ మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి లయన్స్‌క్లబ్ సహకరిస్తుందని హామీ ఇచ్చారు.లయన్స్‌క్లబ్ మణుగూరు ప్రెసిడెంట్ గాజుల పూర్ణచందర్‌రావు మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల అభివృద్ధి లక్ష్యంగా లయన్స్‌క్లబ్ పనిచేసు ్తందన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ జి సమ్మయ్య,వ్యాపారవేత్త బేతంచర్ల వెంకటేశ్వర్లు, గాజుల రమేష్,అశ్వాపురం ఫాస్ట్ ప్రెసిడెంట్ రత్నాకర్,కళాశాల ప్రిన్స్‌పాల్ సత్యప్రకాష్,కళాశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




## దోమలు వ్యాప్తి చెందకుండా గుంతల్లో గంబూషియా చేపలు



*పినపాక, ప్రభాతవార్త, ఆగస్టు 22 :*

మండలంలోని పినపాక, జానంపేట పీహెచ్‌సీల ఆధ్వర్యంలో గ్రామాల్లో మంగళవారం దోమల లార్వ వృద్ధి చెందకుండా దోమలను నివారించేందు నీటి నిల్వ గంతల్లో గంబూషియా చేపలను డాక్టర్ దూర్గ భవానీ, డాక్టర్ శృతి వదిలిపెట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ గంబూషియా చేపలు వదలడం వల్ల దోమ గండ్లను గంబూషియా చేపలు ఆహారంగా తీసుకుంటాయని అన్నారు. గంబూషియా చేప పిల్లలు తెప్పించి మండల వ్యాప్తంగా నీటి నిల్వ గుంతల్లో వదులుతున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇళ్ల ముందు నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని వారు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దానధర్మ ట్రస్టు ఆర్థిక సహాయం

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 22 :*



దానధర్మ ట్రస్టు ఆధ్వర్యంలో చైర్మన్ గంటా రాధ మంగళవారం కరకగూడెం మండలం కేంద్రంలో అనారోగ్యంతో మృతి చెందిన మలిపెద్ది వీరయ్య అనే వ్యక్తి అంత్యక్రియలకు రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం కుటుంబ సభ్యులను పరార్శించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గంబూషియా ఫిష్ విడుదల



*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 22 :*

మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మంగళవారం నీటి నిల్వలు ఉన్న పెద్ద గుంతలు, చిన్న చెరువుల్లో లార్వను తినే గంబూషియా ఫిష్‌ను డాక్టర్ నిశాంత్‌రావు విడుదల చేశారు. సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. మణుగూరు పీహెచ్‌సీ పరిధిలో 10 హెల్త్ క్యాంపులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో వెంకటేశ్వరరావు, సబ్ యూనిట్ ఆఫీసర్ లింగ్యానాయక్, రాంప్రసాద్, ఉమేష్ పాల్గొన్నారు.



# మున్సిపల్ ఛైర్మన్ దారెటు..-కనకయ్యకు టచ్‌లో ఛైర్మన్

## -ఎమ్మెల్యేతో తట్టుకోలేక బయటకు అడుగులు

ఇల్లెందు అర్బన్, (ప్రభాతవార్త):

ఇల్లెందులో రాజకీయం రోజురోజుకు మారుతోంది. నిన్న మొన్నటి వరకు ఎమ్మెల్యేతో ఉన్న మున్సిపల్ ఛైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వర్‌రావు ఎమ్మెల్యేతో విభేదించి బహిరంగాంగా సవాల్ విసురుతున్నారు. ఎమెల్యేగా హరిప్రియకు సీటు ఇస్తే నియోజకవర్గంలో గెలుపు కష్టమని అధిష్టానానికి తన అనుచర వర్గంతో పేర్కొన్నా కేసీఆర్ హరిప్రియకు సీటు కేటాయించడంతో డైలమాలో పడ్డారనే చెప్పొచ్చు. బీఆర్ఎస్ అభ్యర్థిగా హరిప్రియకు సీటు వచ్చినా మున్సిపల్ పరిధిలో ఛైర్మన్ మాత్రం సపోర్ట్ చేసే పరిస్థితి లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇల్లెందు ఎమ్మెల్యేగా హరిప్రియకు కాకుండా ఛైర్మన్



వేరొకరికి కేటాయించాలని ఇప్పటికే జిల్లా నేతలతో పాటు మంత్రి ద్వారా పైరవీ చేసినా అదేమీ పనిచేయకపోవడంతో ఛైర్మన్ బీఆర్ఎస్‌లో కొనసాగేందుకు ఆలోచిస్తున్నట్లు సమాచారం. ఇల్లెందు ఎమ్మెల్యేగా హరిప్రియ పోటీ చేస్తుండంతో ఛైర్మన్‌గా సపోర్ట్ చేయలేమంటూ బహిరంగంగా మున్సిపల్ ఛైర్మన్ పేర్కొంటుండటం చెప్పుకోదగ్గ విషయం. ఛైర్మన్‌గా ఇల్లెందు పురపాలకం పరిధిలో ఎమ్మెల్యేకు ఛైర్మన్ రూపంలో ఎదురుదెబ్బ తాకేట్లుగా ఉందని ప్రజలు పేర్కొంటున్నారు. ఇదిలా ఉంటే ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్‌గా కొనసాగుతున్న దమ్మలపాటి వెంకటేశ్వర్‌రావు కోరం దరికి చేరనున్నట్లు తెలుస్తుంది. ఎమ్మెల్యేగా హరిప్రియ కోటరిలో తట్టుకోలేక కోరం దరికి చేరేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**-టికెట్ కేటాయిస్తే గెలుపు ఖాయమా**

ఎమ్మెల్యేగా టికెట్ కేటాయిస్తే గెలుపు ఖాయమా అంటు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇల్లెందు నియోజక వర్గంలో హరిప్రియ గెలుపు ఖాయమంటూ వార్తలు వినిపిస్తున్నా. అసమ్మతి రూపంలో ఛైర్మన్ చేస్తున్న ప్రచారంతో కాస్త ఇబ్బందులు కలిగే అవకాశం లేకపోలేదు. ఏది ఏమైనా ఇల్లెందు నియోజకవర్గంలో ఎమ్మెల్యే హరిప్రియకు పురపాలకం రూపంలో ఇబ్బందులు పడే అవకాశం లేకపోలేదు.

# నకిలీ ఎరువుల బాగోతం -న్యూ ఆదిత్య ఫెర్టిలైజర్స్‌లో తనిఖీలు

**-నిషేదిత క్లింటన్ పేరుతో సరఫరా**

**-500లీటర్లను సీజ్‌చేసిన వ్యవసాయ ఏడీ**

ఇల్లెందు అర్బన్, (ప్రభాతవార్త):

ఇల్లెందులోని న్యూ ఆదిత్య ఫెర్టిలైజర్స్ ఓల్డ్ బస్టాండ్ సెంటర్‌లో నకిలీ ఎరువుల విక్రయం వెలుగులోకి వచ్చింది. గత కొంతకాలంగా నకిలీ వ్యాపారం కొనసాగిస్తున్నప్పటికీ తెరబయటకి రాకపోవడంతో వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలుగా కొనసాగింది. ఇటు రైతులకు సైతం నకిలీ ఎరువులు, మందులు సరఫరా చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నా పట్టించుకునే వారు లేకపోవడంతో ఇష్టానుసారంగా వ్యవహరించారు.



ఈ క్రమంలో ఇల్లెందు వ్యవసాయశాఖ అధికారులకు పక్కా సమాచారం రావడంతో తనిఖీలు చేపట్టడంతో అసలు విషయం బయటపడిందనే చెప్పొచ్చు. ఇల్లెందు నియోజకవర్గంలో నకిలీ ఎరువులతో రైతులు నష్టపోతున్నారని ఇప్పటికే పలువురు పేర్కొంటున్నారు. ఐనప్పటికీ నకిలీల దందాతో రైతులు పూర్తిగా ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికే పలువురు రాజకీయ పార్టీలు సైతం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నకిలీల రూపంలో చెలామణి అవుతున్న పలువురు ఫెర్టిలైజర్స్ దుకాణాదారులు తమకు ఏమీ కాదని అధికారుల అండదండలు ఉన్నాయంటూ బహిరంగంగా పేర్కొనడం చెప్పుకోదగ్గ విషయం. గతంలో ఇల్లెందులో నకిలీ ఎరువుల బాగోతం బయటపడినప్పటికీ అధికారుల నిర్లక్ష్యం లేదా లోపాయికారి ఒప్పందంతో ఫెర్టిలైజర్స్ దుకాణాదారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ధనార్జనే ధ్యేయంగా నకిలీ సరుకులు రైతులకు అంటగడుతున్నట్లు ప్రచారం కొనసాగుతుంది.

# దరఖాస్తుదారులందరికి గృహలక్ష్మి పథకం వర్తింపచేయాలి

గార్ల, ఆగష్టు22 (ప్రభాతవార్త):

ఎలాంటి నిబంధనలు లేకుండా దరఖాస్తులు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి గృహలక్ష్మి పథకం వర్తింపచేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక మంగపతిరావు భవన్‌లో ఏర్పాటు చేసిన మండల కమిటీ, శాఖాకార్యదర్శుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతు పేదవాడి సొంతింటి కలనేరతుందని ప్రతిపేదవాడికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మించి తీరుతామని ఆశచూపి తొమ్మిదేండ్లు గడిచిన పేదవాడి సొంతింటి కలకలగానే మిగిలిందన్నారు. ఇప్పటికైనా స్థలంలేని వారికి స్థలం కేటాయించి గృహలక్ష్మి పథకం ద్వారా ఇళ్ళునిర్మించి ఇవ్వాలని, చాలమంది తక్కువ కాలవ్యవధి ఉండటంతో ధృవపత్రాలు లేక దరఖాస్తులు చేసుకోలేక అర్హత ఉండి కూడ అనర్హులుగానే




మిగిలిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వారసత్వంగా ఉన్న స్థలాలకు దస్తావేజులు లేకపోవడం ప్రభుత్వం నిబంధనలను సడలింపుచేసి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, అంతేకాకుండా అర్హులైన వారికి నూతన రేషన్‌కార్డులను వెంటనే జారిచేయాలని, దళితబంధు పథకాన్ని పార్టీలకు అతీతంగా అర్హులైన దళితులందరికి వర్తింప చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు భూక్యాహరి, గిరిప్రసాద్, కందునూరి ఈశ్వరలింగం, ఇమ్మడిగోవిందు, నాగమణి, రమా, ఉపేందర్‌రెడ్డి, మౌలానా, లోకేశ్వరావు, సత్యం, బాబు, శ్రీను,రామకృష్ణ, కందునూరి ఉమామహేశ్వరరావు, తదితరులున్నారు.

# మత్స్య సొసైటీ మండల అధ్యక్షులుగా కుమారస్వామి

గార్ల, ఆగష్టు22 (ప్రభాతవార్త):

మత్స్య సొసైటి మండల అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన మైసా కుమారస్వామి ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మత్స్యసొసైటి జారిచేసిన ఉత్తర్వులను మంగళవారం పాత్రికేయులకు విడుదల చేశారు. జిల్లా ప్రభుత్వ మత్స్యశాఖ నిర్వహించిన ఎన్నికల్లో అధ్యక్షుడితో పాటు ఉపాధ్యక్షులుగా మైసా అశోక్, కార్యదర్శిగా బోయిన అంజయ్య, లను



ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డైరక్టర్లుగా అంజయ్య, తిరుపతిదాస్, వీరస్వామి, వెంకన్న, లక్ష్మీనారాయణ, పూర్ణయ్య, లు ఎన్నికైనారు. ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన అధ్యక్షులు కుమారస్వామి మాట్లాడుతు మత్స్య సంఘం సమస్యలను, సభ్యుల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తానని పెర్కొన్నారు. మత్స్య సొసైటికి అందించే సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందరికి అందేలా నావంతు కృషి చేస్తానని అన్నారు.




# ఇల్లెందులో హరిప్రియ భారీ ర్యాలీ



ఇల్లెందు టౌన్, (ప్రభాతవార్త):

ఇల్లెందు ఎమ్మెల్యేగా హరిప్రియకు టికెట్ కేటాయించడంతో బీఆర్ఎస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ఇల్లెందు నియోజకవర్గంలోని బయ్యారం నుంచి ఇల్లెందుకు బారీగా ర్యాలీ నిర్వహించారు. ఇల్లెందు నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు తిరుగులేదంటూ భారీ ఎత్తున చేసిన ర్యాలీతో బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. బీఆర్ఎస్ పార్టీకి ఇల్లెందు నియోజకవర్గంలో తిరుగులేదంటూ సాగిన ర్యాలీలో ప్రజలు మద్దతు తెలుపుతూ స్వాగతం పలికారు. ఇల్లెందు నియోజకవర్గంలో భారసాకు తిరుగులేదంటూ ఎమ్మెల్యే హరిప్రియ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇల్లెందులో కొంత మంది కావాలని తనపై అసత్య ప్రచారం చేస్తున్నారని అన్నారు. నియోజక వర్గంలో తనకంటూ మంచి పేరుందని పురపాలకంలో తన చేసిన అభివృద్ధి తట్టుకోలేక అభియోగాలు మోపుతుండటం బాధాకరమన్నారు. ఇల్లెందు నియోజకవర్గంలో తనపై వస్తున్న ఆరోపణలకు ప్రజలే బుద్దిచెబుతారని పేర్కొన్నారు. మున్సిపల్ ఛైర్మన్ తమపై చేస్తున్న ఆరోపణల్లో ఏ మాత్రం సత్యం లేదన్నారు. ఇల్లెందు ప్రజలు తమకు అండగా ఉన్నారని పేర్కొన్నారు. తమకు వస్తున్న ఆదరణ తట్టుకోలేకనే ఇబ్బందులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు.

# కోరం ఇంటింటి ప్రచారం

ఇల్లెందు అర్బన్, (ప్రభాతవార్త):



ఇల్లెందు కాంగ్రెస్ అభ్యర్థిగా టికెట్ ఆశిస్తున్న కోరం కనకయ్య ప్రచారాన్ని విస్తృం చేశారు. ఇల్లెందులోని గడపగడపకు తిరుగుతూ ప్రచారాన్ని వేగవంతం చేయడంతో పాటు అనుచర వర్గాన్ని పెంచుకునే పనిలో ఉన్నారు. ఇల్లెందు పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో సైతం కోరం ప్రచారం సాగుతుండటం విశేషం. కోరం ప్రచారంతో గెలుపుపై పార్టీ వర్గాల్లో కాంగ్రెస్ గెలుపుపై దీమా వ్యక్తం చేస్తున్నారు. గతంలో రెండు దఫాలు కాంగ్రెస్ గెలుపు ఖాయం కావడంతో ఈ దఫాసైతం కాంగ్రెస్ గెలుపు ఖాయమని నియోజకవర్గ ప్రజలు అనుకుంటున్నారు.

## హరిప్రియకు మరోసారి ఎమ్మెల్యేగా టిక్కెట్



ఇల్లెందు రూరల్, ఆగష్టు 22 - (ప్రభాతవార్త):

ప్రస్తుత ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ మరోసారి ఎమ్మెల్యే టిక్కెట్ దక్కించుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు బాణసంచాలు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. బయ్యారం నుంచి బయల్దేరి భారీ ఎత్తున ర్యాలీతో ఇల్లెందును చేరుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి పథకాలకు ఆకర్షితులై మరోసారి ఇల్లెందు ఎమ్మెల్యేగా హరిప్రియ నాయక్ కొనసాగాలని సీఎం కేసీఆర్ అవకాశాన్ని కల్పించారని, ఇలాంటి ధీటైన నాయకులు సమాజ సేవకు ఎంతో అభివృద్ధి చేసే నాయకురాలిగా పేరుపొందిన హరిప్రియ నాయక్‌కు మరోసారి పదవిలోకి వచ్చి తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు ఇసునతన్న అనేక పథకాలను ప్రజలకు చేరవేసే ధీటైన నాయకురాలిగా ఆమె ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సలీం నాగుల్ మీరా, పూనెం లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# డిమాండ్లను నెరవేర్చకపోతే సమ్మెకు సిద్ధం



దమ్మపేటరూరల్,ఆగష్టు 22 ప్రభాతవార్త

: రాష్ట్రంలోని ఆశ్రమ పాఠశాలల్లో, హాస్టల్ లలో గత కొన్ని సంవత్సరాలుగా దినసరి కూలీలుగా పనిచేస్తున్న వర్కర్స్ డిమాండ్స్ ను క్రమబద్దీకరించని యెడల మళ్ళీ సమ్మెబాట పట్టనున్నామనా ఆశ్రమ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు భూక్యా వెంకన్న తెలిపారు. మంగళవారం జిల్లా, రాష్ట్ర నాయకులతో కలిసి గిరిజన శాఖ కమీషనర్‌కు వినతి పత్రం అందించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో దాదాపుగా 90 రోజులపాటు నిరవధిక సమ్మె చేశామని ఐనా గానీ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ఎందరికో వరాలు ఇస్తున్న తెలంగాణ ప్రభుత్వం గిరిజన బిడ్డల ఆకలిని తీర్చే ఆశ్రమ వర్కర్లపై వివక్ష ఎందుకు చూపుతుందో తెలియడంలేదన్నారు. అప్పుడు చేసిన సమ్మెలో భాగంగా వివిద శాఖల మంత్రులను, గిరిజన సంక్షేమశాఖ కమీషనర్, ఆర్థిక శాఖ మంత్రి హారీష్‌ను ఎన్నోసార్లు కలిసి తమ గోడు వెలిబుచ్చామని ఆవేధన చెందారు. అప్పటికప్పుడే అరటిపండు వలిచి నోటికందించినంత సులభంగా తప్పకుండా చేస్తామంటూ తీపికబుర్లు చెప్పి కాలం వెళ్ళదీశారని విమర్శించారు. ఇప్పటికైనా తమ న్యాయమైన డిమాండ్లను తీర్చని పక్షంలో మళ్ళీ సమ్మె చేయాల్సి ఉంటుందని ప్రభుత్వ అధికారులను హెచ్చరించారు. ఈ సారి చేసే సమ్మెలో పూర్తిగా ఆశ్రమ పాఠశాలల్లో వంటలను నిలిపివేస్తామని హెచ్చరించారు. ఎంతటి పోరాటమైనా చేయడానికి వెనుకంజ వేయబోమని తెలిపారు. ప్రధానంగా మూడు డిమాండ్లను మాత్రమే కోరుతున్నామన్నారు. అవి1. టైమ్‌స్కేల్ ఇచ్చి, అందరికీ సమాన వేతనం ప్రతినెలా అందించాలి. 2. విదిలో మరణించిన కాంటిజెంట్ వర్కర్, డైలీవేజ్ వర్కర్‌ల కుటుంబాలలో ఒకరికి తిరిగి ఉద్యోగ అవకాశం కల్పించాలి. 3. అర్హులైన ప్రతి ఒక్కరిని రెగ్యులర్ చేయాలి. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి. ఈ డిమాండ్లను ప్రభుత్వం అమలు చేయకపోతే సమ్మెకు పిలుపు ఇవ్వడం జరుగుతుందని, ఆశ్రమ పాఠశాలల్లో వంటలను నిలిపి వేస్తామని ప్రభుత్వానికి సూచించారు. కార్యక్రమంలో దాసు, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, భాస్కర్, సుందరం, గోవిందమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## స్థల దాతను అభినందించిన ఎమ్మెల్యే మెచ్చా



దమ్మపేట ఏజెన్సీ, ఆగస్టు 22, ప్రభాతవార్త:

మండలంలోని నాచారం గ్రామంలో పశువైద్య ఉప కేంద్రానికి స్థలాన్ని వలసపల్లి వెంకేశ్వరావు తండ్రి సత్యనారాయణ జ్ఞాపకార్థం స్థలాన్ని వితరణ చేయడం జరిగింది. అట్టి స్థలంలో పశువైద్య శాల నిర్మించడం జరిగింది. ఈ సందర్భంగా గత రెండు రోజుల క్రితం ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పశువైద్యశాలను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో స్థల దాత వెంకటేశ్వరరావు ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మెచ్చా మాట్లాడుతూ ప్రభుత్వం అభివృద్ధి పనులు చేయడానికి సంకల్పించినట్లు స్థలాలు లేక నిధులు వెనక్కి వెళ్లే పరిస్థితులు ఉన్నాయని, అట్టి పరిస్థితులు రాకుండా పశు వైద్య ఉప కేంద్రానికి స్థలాన్ని సహకరించారని ప్రతి గ్రామంలో ప్రజలు అభివృద్ధి పనులకు సహకరిస్తే ప్రభుత్వాలు అభివృద్ధి చేస్తాయని తెలిపారు. అనంతరం స్థల దాత వెంకటేశ్వరరావును ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, మండల పశు వైద్యాధికారి మన్యం రమేష్‌బాబు, సర్పంచ్, జెడ్పిటీసీ, గ్రామ పెద్దలు, తదితరులు అభినందించారు.

## మంత్రి పువ్వాడ అజయ్‌ను కలిసిన యలమద్ది నర్సింహారావు



కామేపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త :

కామేపల్లి మండలం సాతానిగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల నాయకులు యలమద్ది నర్సింహారావు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్ధిగా పువ్వాడ అభ్యర్ధిత్వం ఖరారు కావడం పట్ల శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ అధినేత, సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా ఇల్లందు నియోజకవర్గ అభ్యర్ధిగా ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ అభ్యర్ధిత్వం ఖరారు కావడం పట్ల కూడా ఆయన హర్షం వ్యక్తం చేశారు.

## ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా అధికారులు



అన్నపురెడ్డిపల్లి, ఆగష్టు 22, ప్రభాతవార్త

మండల పరిధిలోని ఎర్రగుంట ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారులు డాక్టర్ బాలాజి, డాక్టర్ మణికంఠారెడ్డిలు మంగళవారం సందర్శించారు. తెలంగాణా ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సీజనల్ వ్యాధులు ప్రభలే సమయం కాబట్టి ఆరోగ్య కేంద్రంలోఉన్న ఫార్మసీలో మందులు నిల్వ ఉండేలా చూసుకోవాలన్నారు. రక్త పరీక్షా కేంద్రాన్ని, పరిసరాలను, రోగులకుఅందిస్తున్న సేవలను చూసి వైద్యాధికారులు ప్రియాంక, తన్మయిలను అభినందించారు. ఆరోగ్యం పై అవగాహనకోసం ప్రభుత్వం నుండి వచ్చిన కిట్లను ఆశావర్కర్లకు అందించారు. దోమల నివారణకు జిల్లా మలేరియా అధికారులు పంపిన గంబూసియా చేపలను సమీప బావులలో వదిలారు.

## ప్రైవేటు ఎలక్ట్రీషియన్లకు భద్రత కల్పించాలి



అన్నపురెడ్డిపల్లి, ఆగష్టు 22, ప్రభాతవార్త

మండలంలో ఉన్నటువంటి ప్రైవేటు ఎలక్ట్రీషియన్లకు రక్షణ లేదని, ప్రభుత్వం నుండి ఎటువంటిసహాయ సహకారాలు కూడా అందటం లేదని, వారికి ప్రభుత్వం నుండి 5 లక్షల ప్రమాద భీమా భద్రత కల్పించాలని తెలంగాణా రాష్ట్ర ప్రైవేటు ఎలక్ట్రీషియన్ యూనియన్ అధ్యక్షులు జడల అంజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని అంకమ్మగుడి ప్రాంగణంలో మండల అధ్యక్షులు జుబ్బూరు రమేష ఆద్వర్యంలోజరిగిన మండల ప్రైవేటు ఎలక్ట్రీషియన్ యూనియన సమావేశంలో మాట్లాడుతూ గ్రామాలలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూఎలక్ట్రీషియన్ వృత్తిని నమ్ముకుని ఎలక్ట్రీషియన్లు జీవనం కొనసాగిస్తున్నారని, ఇంట్లో విద్యుత్ పరంగా ఏ సమస్యవచ్చినా ముందుగా గుర్తొచ్చేది స్థానికంగా ఉన్న ప్రవేటు ఎలక్ట్రీషియనే అని, అటువంటి వారికి ఏదైనా ప్రమాదంజరిగితే వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్టంలో విద్యుత్ ప్రమాదంలోఎంతో మంది ప్రైవేటు ఎలక్ట్రీషియన్లు మృతి చెందారని, ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయం అందలేదని, వారందరికీ 5 లక్షల ప్రమాద భీమా వర్తింప చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు షరీఫ్, కార్యదర్శికుమార్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు బాలరాజు, స్థానిక ఎక్ట్రీషియన్లు సువర్ణరాజు, రంగ, గోపాల్, మారేష్ పాల్గొన్నారు.




## జాతీయస్థాయి అథ్లెటిక్స్‌కు ఎంపికైన అంకంపాలెం పిడి



దమ్మపేటరూరల్,ఆగష్టు 22 ప్రభాతవార్త :

జాతీయస్థాయి లో నిర్వహించనున్న ఆలిండియా సివిల్ సర్వీసెస్ అథ్లెటిక్స్ 100 మీ విభాగానికి మండలానికి చెందిన అంకంపాలెం ఆశ్రమ పాఠశాల పిడి నాగేంద్రమ్మ ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, బృందం మంగళవారం శాలువాతో సత్కరించారు. హెచ్‌యం మాట్లాడుతూ ఈ నెల హైదరాబాద్ జింఖానా మైధానంలో జరిగిన ఆలిండియా సివిల్ సర్వీసెస్ అథ్లెటిక్స్ 100 మీ. విభాగంలో రాష్ట్ర స్థాయిలో పాఠశాల పిడి కుర్సం నాగేంద్రమ్మ ప్రధమస్థానం సంపాదించిందన్నారు. త్వరలో జాతీయ స్థాయిలో పంజాబ్, చండీఘర్ రాష్ట్రాలలో నిర్వహించే జాతీయ స్థాయి అథ్లెటిక్స్‌కు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పాఠశాలలో శాలువాతో సత్కరించి సన్మానం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వార్డెన్ సౌజన్య, టీచర్స్ రమణ, కాంతమ్మ, కృష్ణ ప్రసాద్, రామకృష్ణ, వీరభద్రం, రవి, శ్రీను, గోపాలరావు, లత, వాణీ, రజని, దేవి, సత్యవతి, రమేష్. రవిశంకర్, కృష్ణ, చరణ్, నాగమణి, కుమార్ తదితరులు ఉన్నారు.

## నిరుపయోగంగా ఉన్న విద్యుత్ స్థంబాలు

దమ్మపేటరూరల్,ఆగష్టు 22 ప్రభాతవార్త :

నిరుపయోగంగా ఉన్న విద్యుత్ స్థంబాలు, టెలిఫోన్ స్థంబాలతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముక్యంగా పట్టణంలోని మల్కారం రోడ్ గౌడ వీధిలో ఉన్న నిరుపయోగమైన స్థంబాలతో ఎప్పుడు ఏ పెను ప్రమాదం వాటిల్లుతుందోనని స్థానిక ప్రజలు గాబరాచెందుతున్నారు. ఇట్టి సమస్యపైన పంచాయితీ కార్యాలయాలలో పలుమార్లు పిటీషన్ చేసినప్పటికీ పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వాటిని తొలగించాలని కోరుతున్నారు.

## ఎమ్మెల్యే మెచ్చాకు శుభాకాంక్షలు తెలియజేసిన జోగేశ్వరరావు



దమ్మపేట ఏజెన్సీ, ఆగస్టు 22, ప్రభాతవార్త:

అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యేగా మెచ్చా నాగేశ్వరరావు ఎమ్మెల్యే టికెట్ ఖరారు కావడం పట్ల తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫామ్ అడ్వైజరీ కమిటీ బోర్డు మెంబర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైత బంధు సమితి అధ్యక్షులు ,దమ్మపేట మండల సొసైటీ ఛైర్మన్ రావు జోగేశ్వరరావు మంగళవారం ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు స్వగృహానికి వెల్లి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎమ్మెల్యే మెచ్చాకు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పోతినేని వెంకట్రావు, అప్పారావుపేట సర్పంచ్ తిరుపతిరావు, దమ్మపేట వార్డు సభ్యులు పగడాల రాంబాబు, ధార జ్యోతి రమేష్ , దమ్మపేట శివాలయం ఛైర్మన్ రమేష్, తదితర నాయకులు, కార్యకర్తలున్నారు.

# మొక్కుబడిగా జరిగిన ఎంపీపీ సమావేశం

**మధ్యలోనే వెళ్ళిపోయిన ప్రజాప్రతినిదులు**

కారేపల్లి, ఆగస్టు 22, ప్రభాతవార్త :
మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన ఎంపీపీ సమావేశం మొక్కుబడిగా కొనసాగింది. ఆయా శాఖల నివేదికల సమర్పణతోనే సమావేశాన్ని ముగించారు. సమావేశం జరుగుతున్న క్రమంలోని పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు అర్థాంతరంగానే సమావేశం నుండి బయటకు వెళ్లారు. సింగరేణి ఎంపీపీ మాలోత్ శకుంతల అద్యక్షతన జరిగిన సమావేశంలో మండలంలో కొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు పనితీరు సక్రమంగా లేదని పాఠశాల పని సమయాల్లో సెల్ ఫోన్లు తితకించడంతో పాటు నిద్రపోతున్నారని పత్రికల్లో వస్తున్న వార్తలను ఎంఈవో దృష్టికి తీసుకెళ్ళగా సంబంధిత టీచర్లపై క్రమశిక్షణ చర్య తీసుకుంటామని తెలిపారు. కాగా ఎంపీపీ జోక్యం చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం రూ. లక్షలు వ్యయం చేసి ప్రభుత్వ పాఠశాలల పనితీరు మెరుగుపరచాలని ప్రయత్నిస్తుంటే పలువురు ఉపాధ్యాయులు ఇలా ప్రవర్తించడం సక్రమం లేదని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. మండల వ్యవసాయ అధికారి ఉమామహేశర్‌రెడ్డి వ్యవసాయ శాఖకు





సంబంధించి మాట్లాడుతూ.... ఖరీఫ్ పంట కాలానికి 14,252 మంది రైతులకు రూ. 18కోట్ల 77లక్షలు పంట పెట్టుబడి సహాయం కింద నమోదు చేయగా రైతు బందు పథకం ద్వారా 9413మంది రైతులకు రైతు భీమా చెసినట్లు తెలిపారు. గ్రూప్ ఇన్సూరెన్స్ (జీవిత భీమా పథకం క్రింద గడిచిన 3నెలల కాలంలో వ్యవసాయ పట్టాదార్లకు 18-59సంవత్సరాల వయస్సు గడిచిన 3నెలల కాలంలో వయస్సు వారు 11మంది మరణించగా నామిని ఖాతాలో రూ. 5లోలు జయచేయటానికి ఎల్ఐసీ పంపించటం జరిగిందన్నారు. రైతులకు సంబంధించిన ఇద్దరి నామినీ ఖాతాలో రూ. 5లోలు పైకం జమ అయినట్లు తెలిపారు. ఖరీఫ్ పంటకాలానికి పత్తి రైతు యొక్క పంట భూమిని ఏ పంట సాగుచేస్తున్నారో నమోదు చేయటం జరిగిందని దీని వలన రైతులు మద్దతు దరకు ప్రభుత్వం కొనే పంటలను అమ్ముకోవటానికి సులభం అవుతుందన్నారు. మండలంలో ఒక వ్యవసాయ అధికారి , 5వ్యవసాయ విస్తరణ అధికారులు విధులు నిర్వహిస్తున్నారు. వాళ్ళు తమ పరిధిలోని రైతులకు వ్యవసాయ సలహాలు, సూచనలు అందజేయడం జరుగుతుందన్నారు. ఐటీడీఏ ఏఈ మాట్లాడుతూ.... సింగరేణి మండలంలో 16గ్రామ పంచాయితీలకు నూతన భవనాలు మంజూరు కాగా ఎన్నికలకు సంబంధించి గ్రామీణ ప్రాంతాల్లో ఓటర్ల నమోదు చేసుకునే ప్రక్రియకు సంబంధించి ఎమ్మార్వోవన వి సురేష్‌కుమార్ మాట్లాడుతూ.... ఈ నెల 26,27వ తేదీలతోపాటు సెప్టెంబర్ 2,3 తేదీలలో ప్రత్యేక శిబిరాల ద్వారా ఆయా గ్రామాలలో మార్పులు చేర్పులు చేసుకోవచ్చన్నారు. ఇకపోతే నూతన ఓటర్ల జాబితా అక్టోబర్ 1వ తేదీన ప్రకటించడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో నూతన ఓటర్ల జాబితా ప్రక్రియను పంచాయితీ కార్యాలయాల్లో ఉంచడం జరిగిందన్నారు. వివిధ శాఖల నివేదికల అనంతరం సమావేశాన్ని ముగించారు.




## గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం



కారేపల్లి, ఆగస్టు 22, ప్రభాతవార్త :
కారేపల్లి సింగరేణి మండలం ఎర్రబోడు గ్రామ పంచాయితీలో వైరా నియోజకవర్గ కాంగ్రెషన నాయకురాలు విజయభాయ్ కాంగ్రెస్ నేతలు మంగళవారం గడపగడపకి తిరుగుతూ కాంగ్రెష్ పథకాలను వివరించారు. ఎర్రబోడు తండాలో అనేక కుటుంబాలు పక్కా ఇళ్ళు మంచినీరు పోడు రైతులు పట్టా సమస్యలతో బాధపడుతున్న సమస్యను అడిగి తెలుసుకున్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రానుంది. వచ్చిన వెంటనే ఇంటి నిర్మాణానికి రూ. 5లక్షలు సహాయం అందిస్తుందని సమస్యను పరిష్కరిస్తామని భరోసా ఇచ్చి కాంగ్రెస్ పార్టీ పథకాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, కడియాల సుధాకర్, బోరదళ్ళ వెంకటరావు, భూక్యా వెంకన్న, గుగులోత్ శ్రీను, షేక్ సైదులు, అజ్మీర హమ్రు, కుర్సం నాగేశ్వరరావు, కుర్సం బిక్షం, కంకరపు నాగయ్య, కంకరపు వెంకటి, చల్ల నాగేష్, కృష్ణ, పుల్లాల నర్సయ్య, కనికారపు లక్ష్మణ, కనికరపు అరవింద్‌కుమారి, భూక్యా పాప, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తా

వైరా,ఆగస్ట్22,ప్రభాతవార్త:
వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తానని ఖమ్మం, వరంగల్, నల్గొండ టీచర్ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వం జూనియర్ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూనియర్ కళాశాలలో అదనపు తరగతి గది నిర్మాణానికి రూ.23లక్షలు నిధులు కేటాయించాలని, వీటి నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కోరారు. అవసరమైతే మరిన్ని నిధులు కేటాయించి జూనియర్ కళాశాలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ వీరభద్రం, శ్రీనివాసరావు, సురేష్, శ్రీకాంత్, రోషన్, వెంకటముత్యం, కవిత, సుధాకర్, ఈశ్వర్‌రావు, మధు తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి పువ్వాడకు అభినందనలు తెలిపిన నాయకులు



వైరా,ఆగస్ట్22,ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖామంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను ఖమ్మంలో మంగళవారం ఆయన క్యాంపు కార్యాలయంలో మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, పోట్ల శ్రీనివాసరావు, గోపవరం సొసైటీ చైర్మన్ చెరుకుమల్లి రవి, డేరంగుల బ్రహ్మం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అజయ్‌కుమార్ మాట్లాడుతూ పార్టీ కోసం, పార్టీ అభివృద్ధి కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. కెసిఆర్‌ను ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి చేయాలని తెలిపారు.

# ఆటో యూనియన్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

కామేపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త:
కామేపల్లిలో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఆటో డ్రైవర్ షేక్ జానీ మృతికి సంతాప సూచికంగా నల్లబ్యాడ్జీలు ధరించి కామేపల్లి నుండి కామేపల్లి క్రాస్ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షులు మొండ్రు పుల్లయ్య మాట్లాడుతూ జానీ మృతి తీరని లోటు అన్నారు. వారి సేవలు మరువలేనివని అన్నారు. జానీ మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ డ్రైవర్లు, ఆటో యజమానులు మౌనం పాటించారు. జానీ మృతదేహంపై



పుష్పగుచ్చాలు ఉంచి నివాళ్లర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ కమిటీ గౌరవాధ్యక్షులు మొండ్రు పుల్లయ్యస్వామి, అధ్యక్షులు అజ్మీరా రమేష్, ఉపాధ్యక్షులు ఎస్టీ పాషా, జాయింట్ సెక్రటరీ సిరికొండ పెంటయ్య, జనరల్ సెక్రటరీ అమరబోయిన తిరుపయ్య, దోమల బాలశౌరి, ఆరుద్ర బ్రహ్మం, గంట సంపత్, సిలివేరు కోటేశ్వరరావు, గడిదేశి గణేష్, మండ్రు మురళి, చిప్పలపల్లి పుల్లయ్య, అఖిల్, దేగల నాగేందర్, ఆర్.ఈరన్న, కన్నమాల వెంకటేశ్వర్లు, ఎన్.వీరన్న, మాలపోలు వెంకన్న, దుపంటి ఉపేందర్, చిప్పలపల్లి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్‌ను తక్షణమే విడుదల చేయాలి...

కామేపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త:
అనేక సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని పీఆర్టీయు మండల అధ్యక్షులు గుడిపూడి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి పి.రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా కామేపల్లి మండలంలోని సాతానిగూడెం, బాసిత్‌నగర్, మర్రిగూడెం, మద్దులపల్లి, జగన్నాథ్‌తండా, పండితాపురం, రేపల్లేవాడ తదితర పాఠశాలలను మంగళవారం సందర్శించి పాఠశాలలు, ఉపాధ్యాయుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదిలీ, పదోన్నతుల షెడ్యుల్‌ను ప్రకటించాలని కోరారు. ఈ



కార్యక్రమంలో నాయకులు ఎన్.వెంకటేశ్వర్లు, టి.వెంకన్న, గోద రాంబాబు, వెంకటరెడ్డి, రామయ్య, నాగలక్ష్మీ, టి.జయ, వాణి తదితరులు పాల్గొన్నారు.

## తహాశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన లక్ష్మీ

కామేపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త:



కామేపల్లి తహాశీల్దార్‌గా కుందూరు లక్ష్మీ మంగళవారం బాధ్యతలను స్వీకరించారు. డిప్యూటీ తహాశీల్దార్‌గా పనిచేస్తున్న లక్ష్మీని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ తహాశీల్దార్‌గా నియమించి పూర్తి అదనపు బాధ్యతలను కల్పిస్తూ ఉత్తర్వులను జారీ చేయ డంతో కార్యాలయంలో బాధ్యతలను చేపట్టారు. ప్రజలకు అందుబాటులో ఉండి రెవిన్యూ శాఖ పరంగా మెరుగైన సేవలను అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు. తహాశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన లక్ష్మీకి రెవిన్యూ అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# ఓటు నమోదు, ఓటు విలువపై అవగాహన



కల్లూరు, ఆగస్టు 22, (ప్రభాతవార్త)
కల్లూరు స్త్రీ శక్తి భవనంలో వివిఏలకు ఓటు నమోదు, ఓటు విలువ తదితర అంశాలపై తహశీల్దార్ బాబ్జి ప్రసాద్, ఎంపిడిఓ రవికుమార్ వివిఏలకు మంగళవారం అవగాహన కల్పించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదుకు సహకరించాలని, కుటుంబంలో ఉన్న యువతీ యువకులు 18 సంవత్సరాలు నిండిన వారు తప్పనిసరిగా నమోదు చేయించుకుని ఓటుకు అర్హత పొందాలని, ఓటు వజ్రాయుధం లాంటిదని, ఓటుతో ప్రజాస్వామ్యాన్ని ప్రజా పరిపాలన ఎంపిక చేసుకోవచ్చన్నారు. ఇప్పటికే ఓటర్ల జాబితాలో ఉన్న పేర్లను తమతో పేర్లను చూసుకోవాలని, లేనిచో నవరించుకోవాలని, చేర్పులు, మార్పులకు చివరి అవకాశం అని తహశీల్దార్ పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న సహాయక సభ్యులు, స్థానిక ఉద్యోగులు, చేర్పులు మార్పులు నమోదుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం వెంకట రామారావు, అకౌంటెంట్ అవర్ధ, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు వెంకటేశ్వరరావు, ఎస్తేరు ఆనందకుమారి, వివిఏలు, స్త్రీ నిధి ఏపిఎం వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆర్టిసి ఆనంద్ ఆర్టీసి గమ్యం యాప్‌పై అవగాహన కల్పించారు.




## పెసర పంటలో వచ్చే తెగుళ్ళు, పురుగుల నివారణపై అవగాహన



తల్లాడ, ఆగస్టు 22, (ప్రభాతవార్త)
మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో రైతు వేదిక నందు మంగళవారం రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. మధిర వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్త డాక్టర్ టి. భరత్ పాల్గొని పెసర పంట సాగు చేసే విధానం, పెసర పంటలో వచ్చే వివిధ రకాల తెగుళ్ళు, పురుగులు గురించి అవగాహన కల్పించారు. పెసర పంటలో పల్లాకు తెగులు నివారణకు ఎసిఫేట్ 250 గ్రాములు ఎకరానికి లేదా ఎసిటామిప్రిడ్ 100 గ్రాములు ఎకరాకు, కాయ తొలుచు పురుగు నివారణకు ఎకరానికి ఫ్లూబెండమైడ్ 50 మి.లీటర్లు ఎకరానికి లేదా క్లోరాంత్రనిలిపిరోల్ 60 మి.లీ ఎకరానికి పిచికారి చేయాలని సూచించారు. కాండం తొలుచు పురుగు నివారణకు కోర్టాప్ హైడ్రోక్లోరైడ్ ఎకరానికి 250 గ్రాములు లేదా ఫ్లూబెండమైడ్ ఎకరాకు 50 మి.లీ లేదా క్లోరాంత్ర నీలిప్రోల్ ఎకరాకు 60 మి.లీ పిచికారి చేయాలని సూచించారు. మిర్చి సాగులో తెగుళ్ళ పురుగుల నివారణ చర్యలు సూచించారు. ఈ కార్యక్రమంలో కుర్నవల్లి గ్రామ సర్పంచ్ అయిలూరి లక్ష్మి, ఉప సర్పంచ్ వెంకటయ్య, ఇండియన్ ఇంజనీరింగ్ సర్వీసెస్ ట్రైనీ అధికారులు, కుర్నవల్లి వ్యవసాయ విస్తరణ అధికారి నాగేశ్వరరావు, అశ్వారావుపేట వ్యవసాయ విద్యార్థులు, గ్రామ రైతు సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్ర కార్యదర్శిగా భాస్కర్‌రావు



సత్తుపల్లి, ఆగస్టు 22, (ప్రభాతవార్త):
తెలుగు దేశం పార్టీ అనుబంధ తెలుగురైతు రాష్ట్ర కార్యదర్శిగా వేంసూరు గ్రామానికి చెందిన బొంతు భాస్కర్‌రావును ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా. కాసాని జ్ఞానేశ్వర్ నియమించడం జరిగింది. నియోజకవర్గ పరిధిలోని వేంసూరు గ్రామానికి చెందిన బొంతు భాస్కర్‌రావు తెలుగుదేశం పార్టీలో చురుకైన నాయకుడిగా కొనసాగుతున్న ఆయనను తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శిగా ఆ పార్టీ నియమించడం జరిగింది. హైదరాబాదు ఎన్టీఆర్ ట్రస్టు భవన్‌లో తెలుగుదేశం రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో తెలుగు రైతు నూతన రాష్ట్ర కమిటీ మంగళవారం ప్రమాణ స్వీకారం చేసింది. వారితో పాటు రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శిగా నియమితులైన బొంతు భాస్కర్‌రావు కూడా ప్రమాణ స్వీకారం చేశారు. తనకు రాష్ట్ర స్థాయిలో రైతు కార్యదర్శిగా పదవి ఇవ్వడం పట్ల ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా. కాసాని జ్ఞానేశ్వర్‌కు బొంతు భాస్కర్‌రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సమస్యలన పరిష్కారం చేయడంలో తన వంతు సహాయ, సహకారాలు అందిస్తానని భాస్కర్‌రావు ప్రభాతవార్తతో అన్నారు.

## అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన మిలటరీ ఇంజనీరింగ్ టీం



కామేపల్లి, ఆగస్టు 22 (ప్రభాతవార్త):
కామేపల్లి మండలం కొమ్మినేపల్లి అంగన్వాడీ కేంద్రాన్ని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల తెలంగాణ అభివృద్ధి ఇన్స్టిట్యూట్ ఆఫ్ తెలంగాణ మిలటరీ ఇంజనీరింగ్ సర్వీసెస్ టీం మంగళవారం సందర్శించింది.గ్రామ స్థాయిలో వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా జరుగుతున్న అభివృద్ధిని అధ్యయనం చేయడానికి కొమ్మినేపల్లి గ్రామ పంచాయితీకి విచ్చేసిన టీం అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు,బాలింతలకు పౌష్టికాహారం అందిస్తున్న తీరును,చిన్నపిల్లల విద్యా విధానంను అంగన్వాడీ సిబ్బందిని అడిగితెలుసుకున్నారు.గర్భిణీ స్త్రీలు,బాలింతలతో ముచ్చటించారు.అంగన్వాడీ సిబ్బంది సమస్యలు,అంగన్వాడీ కేంద్రాల సౌకర్యాల వివరాలను సేకరించారు.ఈ కార్యక్రమంలో టీం సభ్యులు ఆనంద్‌కుమార్ తివారి, అవినాష్ కుమార్, అభినవ్‌సింగ్, ఆయుష్‌కుమార్,గ్రామ పంచాయితీ కార్యదర్శి గుగులోత్ నెహ్రూ,అంగన్వాడీ సూపర్‌వైజర్లు, టీచర్లు మేకల రామలక్ష్మీ, వడ్డే లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లిలో ముమ్మరంగా ఫాగింగ్



కామేపల్లి, ఆగస్టు 22 (ప్రభాతవార్త):
కామేపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని గ్రామాల్లో మంగళవారం రాత్రి ముమ్మరంగా ఫాగింగ్ నిర్వహించారు.దోమల బెడద నివారణకు గాను ఫాగింగ్ నిర్వహించారు.ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,మురికినీరు నిల్వ ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.రాత్రి వేళలో నిద్రించే సమయంలో దోమతెరలు గాని దుప్పట్లు గాని వాడాలని కోరారు.ఇన్‌చార్జి సర్పంచ్ అజ్మీర అర్జున, రెండవ సంతకం దారుడు రాయల లక్ష్మణరావు, పంచాయితీ కార్యదర్శి పెండ్ర అనిల్‌కుమార్‌ల సారథ్యంలో పంచాయితీ సిబ్బంది ఫాగింగ్ నిర్వహించారు.

## మెగాస్టార్ చిరంజీవి జన్మదినం సందర్భంగా రక్తదానం



భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :
సినీ నటుడు మెగాస్టార్ చిరంజీవి జన్మదినం సందర్భంగా భద్రాచలం పట్టణంలో షాజ్ బ్లడ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్గనైజర్‌మహ్మద్ సింధా మాట్లాడుతూ .. మెగాస్టార్ చిరంజీవి స్ఫూర్తితోనే ఈ ఆర్గనైజేషన్ స్థాపించడం జరిగిందని, గిరిజన ప్రాంతమైన ఈ ఏరియాలో అనేక మంది నిరుపేదలకు రక్తదానం చేసి వారి ప్రాణాలు కాపాడడం జరిగిందని అన్నారు. మహ్మద్ సింధా సైతం 61 సార్లు రక్తదానం చేయడం విశేషం. రక్తదానం చేసిన వారిలో బాజీ, తదితరులు ఉన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డాక్టర్ శిరీష

బూర్గంపహాడ్ (ప్రభాతవార్త):
పిహెచ్‌సీ ఎంపీ బంజర వైద్యశాలను మంగళవారం డీఎం అండ్ హెచ్‌ఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను, ఓపీ వార్డును, స్టోర్ రూమ్‌ను, మందుల నిల్వలను పరిశీలించారు. అనంతరం మారుమూల ప్రాంతమైన కృష్ణసాగర్ ఎస్టీ కాలనీను సందర్శించి లెప్రసీ సర్వేను పరిశీలించడం జరిగింది. జ్వరపీడితుల వివరాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. లక్ష్మీపురం, కృష్ణాసాగర్, ఇరవెండి, సోంపల్లి, బూర్గంపహాడ్ వివిధ ప్రాంతాలలో గంబూషియా చేప పిల్లలను వదలారు. సిబ్బంది అందరూ అందుబాటులో ఉండి ఎక్కడ ఎటువంటి అసౌకర్యం లేకుండా ప్రజలకు వైద్యసేవలు అందించవలసిందిగా సూచన చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం.లక్ష్మీసాహితి, హెచ్ఈఓ బి.రవి, ఎం.సత్యవతి, హెచ్‌వీ సదాల దేవి, హెచ్ఎస్ రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అడవి బిడ్డలకు భోజనాలు వితరణ



తల్లాడ, ఆగస్టు 22, (ప్రభాతవార్త)
అమెరికా నివాసులు, దాతలు చిన్నారి ద్రితి పుట్టిన రోజు సందర్భంగా ఏన్కూరు, కొత్తమేడేపల్లి గ్రామాలలో అడవిబిడ్డలకు భోజనాలు వితరణ చేశారు. షాలోమ్ ఫేలో షిప్ ఖమ్మం వారి సహాయ సహకారాలతో అమెరికా నుండి రాము వారి సతీమణి సుపుత్రిక ద్రితి మొదటి పుట్టిన రోజు సందర్భంగా అంగన్‌వాడీ చిన్నారులకు స్వీట్లు, మిఠాయిలు, పండ్లు, రొట్టెలు, చాక్లెట్లు, బిస్కెట్లు అడవిలో వారి సమక్షంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ వైస్ ప్రెసిడెంట్ సల్మాన్ రాజ్, జెస్సీ డి. రమేష్, యం. రమేష్, ఉంగి బుద్రీ, సుక్కి సంధ్యా, రంగయ్య, సైదమ్మ, దేవా, రమేష్, ఎన్‌జీవో మా రత్నమ్మ స్వచ్ఛంద సేవా సొసైటి నిర్వాహకులు ఇస్నేపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# సిఎం కేసిఆర్ అవినీతి, నియంతృత్వ పాలనకు చరమగీతం

## -ఒరిస్సా బిజేపి ఎమ్మెల్యే ఎల్‌బి మహోపాత్ర వెల్లడి





*నేలకొండపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ కుటుంబ అవినీతి, నియతృత్వ పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారని ఒరిస్సా రాష్ట్రం లోని బ్రహ్మగిరి బిజేపి శాసనసభ్యుడు ఎల్‌బి మహోపాత్ర తీవ్రంగా ధ్వజమెత్తారు. బిజేపి ఎమ్మెల్యే ప్రవాస్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పాలేరు నియోజకవర్గంలోని నేలకొండపల్లి మండలం నందు ఆయన పర్యటించారు. తొలుత బిజేపి శాసనసభ్యుడు ఎల్‌బి మహోపాత్రకు మండల బిజేపి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. నేలకొండపల్లి గ్రామం వద్ద గల బౌద్ధస్థూపంను, భక్తరామదాసు ధ్యాన మందారంను ఆయన సందర్శించి పూజలు చేసారు. బౌద్ధస్థూపంకు సంభందించిన చారిత్రక విశేషాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. అలాగే, భక్తరామదాసు ధ్యాన మందిరం విశిష్టతను ఆయన అడిగి తెలుసుకున్నారు. అత్యంత చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యత కల్గిన నేలకొండపల్లి ప్రాంతం అభివృద్ధి పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి ప్రాధాన్యత ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటం పట్ల ఆయన తీవ్ర నిరసన వ్యక్తం చేసారు. ఈ ప్రాంత అభివృద్ధికి అధిక నిధులు కేటాయించి అభివృద్ధి చేసే విధంగా కేంద్ర పర్యాటక, సాంస్కృతిక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధిశాఖ మంత్రి కిషన్‌రెడ్డికి తెలియ చేయనున్నట్లు ఆయన చెప్పారు. గ్రామంలోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంను ఆయన సందర్శించి ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం నేలకొండపలి ్లలో జరిగిన మండల బిజేపి కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే ఎల్‌బి మహోపాత్ర మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్‌ఎస్ పార్టీకి ప్రత్యామ్నాయం బిజేపి పార్టీయేనని ప్రజలు భావిస్తున్నారని ఆయన చెప్పారు. పోలింగ్ బూత్ స్థాయిలో బిజేపి పార్టీని బలోపేతం చేయాలని ఆయన చెప్పారు. కాంగ్రేస్ పార్టీకి ఓట్లు వేస్తే వారంతా మరలా బిఆర్‌ఎస్‌లో చేరతారని ఆయన చెప్పారు. తెలంగాణ ప్రజల విశ్వాసం కాంగ్రేస్ పార్టీ కోల్పోయిందని ఆయన చెప్పారు. బిజేపి పార్టీ బలోపేతంకు కార్యకర్తలు సైనికుల్లాగ పని చేయాలని ఆయన చెప్పారు. పోలింగ్ బూత్ కమిటీలను పూర్తి చేసుకోవాలని ఆయన దిశా నిర్దేశం చేసారు. ఈ నెల 27వ తేదీన ఖమ్మం నగరంలో కేంద్ర హోమ్‌శాఖ మంత్రి అమిత్‌షా పాల్గొనే బహిరంగసభకు అధిక సంఖ్యలో బిజేపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఆతర్వాత బోదులబండ గ్రామంలో మిలటరీలో పని చేస్తున్న జవాన్ల కుటుంబ సభ్యులకు ఆయన శాలువాలు కప్పి అభినందించారు. గ్రామంలో వైద్య సేవలు అందిస్తున్న ఆశ వర్కర్‌లకు ఆయన సన్మానం చేసారు. కేంద్ర నిధులతో నిర్మిస్తున్న కోదాడ–ఖమ్మం నేషనల్ హైవే పనులను ఆయన పరిశీలించారు. అనంతరం పైనంపల్లి గ్రామంలో బిజేపి దళితమోర్చా నాయకుడు సూరేపల్లి జ్ఞానరత్నం ఇంట్లో ఆయన బిజేపి నాయకులతో కల్సి భోజనం చేసారు. ఈ కార్యక్రమంలో బిజేపి కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి, బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్, బిజేవైఎం జిల్లా అధ్యక్షుడు అనంత ఉపేందర్‌గౌడ్, మండల బిజేపి అధ్యక్షుడు మన్నె కృష్ణారావు, బిజేపి జిల్లా అధికార ప్రతినిధి విజయరెడ్డి, బిజేపి మైనార్టీమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు షేక్.షరీఫుద్దీన్, మండల బిజేపి నాయకులు కోటి హనుమంతరావు, భవనాసి దుర్గారావు, సయ్యద్ మోహినుద్దీన్, వీరెల్లి లక్ష్మయ్య, పాగర్తి సుధాకర్, నాగాచారీ, మన్నె రాధాకృష్ణ, కాళంగి వెంకటేశ్వర్లు, మల్లేష్, కాసాని ఉదయ్, ధనమూర్తి, శ్రీకాంత్, గోపి, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్ పార్టీ టికెట్ల కేటాయింపులో బీసీలకు అన్యాయం

## భాజాపా ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల వెంకట్‌నారాయణ

*కామేపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త :*

బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యేల టికెట్ల కేటాయింపులో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల వెంకట్‌నారాయణ ఆరోపించారు.కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించిన సంఘ సమావేశంలో ఆయన ప్రసంగించారు.

బీఆర్‌ఎస్ భవన్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసే తమ అభ్యర్థులను ప్రకటించారని బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థుల జాబితాలో రాష్ట్ర జనాభాలో 52శాతం ఉన్న బీసీలకు కేవలం 20శాతం టికెట్లు కేటాయిస్తూ రాష్ట్ర జనాభాలో 5శాతం ఉన్న రెడ్లకు 33శాతం కేటాయించారని అరశాతం ఉన్న వెలమలకు 16శాతం టిక్కెట్లు కేటాయించి మరోసారి ఈ రాష్ట్రంలో ఉన్న బీసీలను మోసం చేస్తూ బీఆర్‌ఎస్ పార్టీ బీసీ ద్రోహి పార్టీగా నిరూపించుకుందని విమర్శించారు.బీఆర్‌ఎస్ బీసీలకు గతంలో కంటే తక్కువగా 23టికెట్లు కేటాయించి బీసీలను అవమానపరిచిందని బీఆర్‌ఎస్ పార్టీకి కేసీఆర్‌కు బీసీల పట్ల చిత్తశుద్ధి లేదనడానికి బీసీలకు కేటాయించినటువంటి టిక్కెట్లే నిదర్శనమని అన్నారు.బీసీల అభివృద్ధి విషయంలో ఏరంగంలో కూడా పట్టించుకోని బీఆర్‌ఎస్ పార్టీని వచ్చే ఎన్నికల్లో బీసీ బిడ్డలంతా ఒక తాటిపైకి వచ్చి గద్దె దింపడానికి ఇంటికి పంపడానికి బీసీలంతా సిద్దంగా ఉండాలని అన్నారు.రెడ్లకు,వెలమలకు టికెట్ల కేటాయింపులో పెద్దపీట వేసి బీఆర్‌ఎస్ పార్టీ అంటే అగ్రవర్ణాల సమితిగా మారిందని ఆయన ఆరోపించారు.ఆధిపత్య కులాల వారికి సిట్టింగ్ సీట్లు ఇచ్చి తెలంగాణలో అగ్రకులాల పాలనను చేయాలని చూస్తున్నారని అందులో భాగంగానే 115మందిలో 65మంది అగ్రకులాలకు టికెట్లు ఇవ్వడం చాలా సిగ్గుచేటన్నారు.అందుకే బీసీ బిడ్డలంతా ఒక తాటిపైకి వచ్చి బీసీలంతా ఒక్కటై నియంత కేసీఆర్‌ను బీఆర్‌ఎస్ పార్టీని ఓడగొట్టి కేసీఆర్‌కి బుద్ధి చెప్పాలని కోరారు.ఓ వైపు నరేంద్రమోడీ నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీ బీసీలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ చరిత్రలోనే 28బీసీ కేంద్ర మంత్రులు పార్టీగా ఉన్న సందర్భంలో కేసీఆర్ ఇలా బీసీ ద్రోహిగా మారారు.బీసీలంతా ఒక్కటై బీజేపీని అధికారంలోకి తీసుకురావాలని వెంకటనారాయణ పిలుపునిచ్చారు.

## దొంగతనాలకు పాల్పడితే నేరస్తులకు కఠిన చర్యలు

### -ట్రైనీ ఐపీఎస్ శివం ఉపాధ్యాయ

*బొమ్మలరామారం, ప్రభాతవార్త :*

దొంగతనాలకు పాల్పడితే నేరస్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని ట్రైనీ ఐపీఎస్ శివం ఉపాధ్యాయ హెచ్చరించారు. మంగళవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో రెండు రోజుల క్రితం మండలంలోని తిరుమలగిరి శివారులో ఉన్న అనురాగ్ క్రషర్ కొద్ది రోజులుగా మూతపడడంతో దాంట్లో ఉన్న వస్తువులపై బీబీ నగర్ మండలంకు చెందిన బానోతు రవి క్రషర్ మిషన్‌లో ఉన్న మోటార్‌ను దొంగలించి కొండమడుగు మెట్టులో స్క్రాప్ దుకాణంలో అమ్మడానికి ప్రయత్నించగా షాప్ యజమాని దాని కొనక పోగా అది అక్కడే ఉంచాడు.

క్రషర్ యజమానులు ఫిర్యాదు చేయడంతో స్థానిక ఎస్సై శ్రీనివాసరెడ్డి తన సిబ్బందితో దొంగను చాకచక్యంగా పట్టుకున్నామని ఆయన అన్నారు. కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నామని, అందుకోసమే మీడియా ముందు ప్రవేశపెట్టామని తెలిపారు. మండలంలో దొంగతనాలకు పాల్పడితే అట్టి నేరస్తులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఆయన వెంట స్థానిక ఎస్సై శ్రీనివాసరెడ్డి ఏఎస్సై అంజయ్య, కానిస్టేబుల్ జనార్ధన్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక చేయూత

*వలిగొండ, ప్రభాతవార్త :*

మండలంలోని దుప్పల్లి గ్రామానికి చెందిన పలుసం ముత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా కాంగ్రెస్ నాయకులు పంజాల రామాంజనేయులుగౌడ్ కుటుంబసభ్యులను పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో తుమ్మల యుగేందర్‌రెడ్డి, వాకిటి అనంతరెడ్డి, పాశం సత్తిరెడ్డి, పబ్బు శ్రీనివాస్, దానయ్య తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా సంగెం మండలంలోని సంగెం గ్రామానికి చెందిన దుబ్బ మల్లమ్మ ఇటీవల అనారోగ్యానికి గురై మృతిచెందగా కుటుంబసభ్యులకు వలిగొండ వైస్ ఎంపీపీ బాతరాజు ఉమాబాలనర్సింహా రూ.5వేల ఆర్థిక సహాయం అందించి కుటుంబసభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కీసరి రాంరెడ్డి, తాడూరి యాదగిరి, ఉండాడి సత్యనారాయణ, నకిరేకంటి బాలయ్య, కొమిరె వెంకటేశం, గంగాపురం వెంకటేశం, దుబ్బ రవి, జక్కుల మహేష్, కొమరే నాగార్జున శ్రీరాములు, సంగెం గణేష్, తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రేస్ అధికారంలోకి రావడం ఖాయం



*నేలకొండపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త:*

రాబోయే రోజులలో కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఓబిసి సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బోయిన వేణు వెల్లడించారు. మంగళవారం రాయగూడెం గ్రామంలోని బిసి కాలనీ నందు యూత్ జోడో బూత్ జోడో కార్యక్రమంను ఆయన నిర్వహించారు. కాంగ్రేస్ మ్యానిఫెస్టోను గడప గడపకు ఆయన తిరిగి ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. అలాగే, బిఆర్‌ఎస్, బిజేపి పార్టీల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ కాంగ్రేస్ నాయకులు పాల్గొన్నారు.

## స్వీపర్‌ల దీక్షలకు బిజేపి సంఘీభావం



*నేలకొండపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త:*

తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ పాఠశాలల పార్టుటైమ్ స్వీపర్‌లు నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు చేస్తున్న రిలేనిరాహారదీక్షలు మంగళవారం నాటికి 58వ రోజుకు చేరాయి. ఈ నిరాహారదీక్షల శిభిరంను ఒరిస్సా రాష్ట్ర బిజేపి ఎమె ్మల్యే ఎల్‌బి మహోపాత్ర, బిజేపి కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి సందర్శించి తమ మద్దతును సంఘీభావంను తెలిపారు. ఈ రిలేనిరాహారదీక్షలో ప్రభుత్వ పార్టుటైమ్ స్వీపర్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు షేక్.ఇమాంమ్‌ఖాదర్, జిల్లా ఉపాధ్యక్షుడు ఇస్లావత్ బాల్య, నాయకులు బి.రాములు, వై.బాలయ్య, టి.అంజయ్య, పుల్లయ్య, బాబు, సుక్య తదితరులు పాల్గొన్నారు. పార్టుటైమ్ స్వీపర్‌ల రిలే నిరాహారదీక్షలకు సంఘీభావం తెలిపిన వారిలో బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్, బిజేవైఎం జిల్లా అధ్యక్షుడు అనంత ఉపేందర్‌గౌడ్, మండల బిజేపి అధ్యక్షుడు మన్నె కృష్ణారావు, బిజేపి జిల్లా అధికార ప్రతినిధి విజయరెడ్డి, బిజేపి మైనార్టీమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు షేక్.షరీఫుద్దీన్, మండల బిజేపి నాయకులు కోటి హనుమంతరావు, భవనాసి దుర్గారావు, సయ్యద్ మోహినుద్దీన్, వీరెల్లి లక్ష్మయ్య, పాగర్తి సుధాకర్, నాగాచారీ, మన్నె రాధాకృష్ణ, కాళంగి వెంకటేశ్వర్లు, మల్లేష్, కాసాని ఉదయ్, ధనమూర్తి, శ్రీకాంత్, గోపి, బ్రహ్మం తదితరులు ఉన్నారు.

## నేడు మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆత్మీయ సమ్మేళనం

*నకిరేకల్,ఆగస్టు 22 ప్రభాతవార్త :*

ఈనెల 23న నకిరేకల్‌లోని శ్రీనివాస కళ్యాణ మండపంలో ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం అభిమానులు, నాయకులు, కార్యకర్తలు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బిఆర్‌ఎస్ పార్టీ టికెట్లు ప్రకటించే విషయంలో మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశంకు అన్యాయం జరిగినందన్నారు. ఈ నేపథ్యంలో ఉదయం 9.30గంటలకు నిర్వహించే ఆత్మీయ సమ్మేళనానికి మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం అభిమానులు, కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు, శ్రేయోభిలాషులు, తెలంగాణ రాష్ట్ర సాధనలో పాల్గొన్న ఉద్యమకారులు అందరు హాజరై అభిప్రాయాలు తెలియజేయాలని, భవిష్యత్తు కార్యచరణపై చర్చించనున్నట్లు తెలిపారు.

# నాకంటూ ఉన్న పెద్ద కుటుంబం నా పార్టీ సభ్యులే

**సవాల్ చేసిన వారు ఏమీ చెయ్యలేరు**

**-మరో 100 రోజుల్లో రానున్న ఎన్నికలకు కార్యకర్తలు సిద్దంగా ఉండాలి**

**బీఆర్ఎస్ పార్టీ మూడవ సారి అధికారంలోకి వచ్చి హ్యాట్రిక్ కొట్టడం ఖాయం**

**రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: ఖమ్మం వీడీఓస్ కాలనిలోని మంత్రి పువ్వాడ





అజయ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో మంగళ వారం జరిగిన నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ.. నాకంటూ ఉన్న పెద్ద కుటుంబం నా పార్టీ సభ్యులే అని, అందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కి ధన్యవాదాలు తెలిపారు. నన్ను ఇంతలా ఆదరించే అభిమానం ప్రేమ ఉన్నందుకు గర్వంగా ఉందన్నారు. మీరేనా బలగం, నేను ఈరోజు ఈ స్థాయిలో ఉండటానికి మీరే కారణం అన్నారు. కొందరు పార్టీని వీడి అవాక్కులు చవాక్కులు పేలారని, నాతోపాటు ఖమ్మం జిల్లా నుండి, ఖమ్మం నియోజకవర్గం నుండి ఎంత మందిని తీసుకుపోతానో అని సవాల్ చేసిన వారు కనీసం ఈకను కూడా పికలేకపోయారన్నారు. ఖమ్మం ఎన్నికల సభలో పువ్వాడ అజయ్‌ను గెలిపించండి మిమ్మల్ని పువ్వుల్లో పెట్టుకుని చుసుకుంటాడు అని ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పిన విధంగానే ఖమ్మం ప్రజల్ని పువ్వుల్లో పెట్టుకుని చుసుకున్నా అని అన్నారు. గడిచిన రెండు ఎన్నికల్లో ఏటికి ఎదురీది నన్ను రెండుసార్లు గెలుపించుకున్నారని, అది నేను ఎప్పటికీ మరిచిపోలేనన్నారు. ఖమ్మం ప్రజలు ఎప్పుడు ఎప్పుడు అజయ్‌ను గెలి పించా లని సిద్ధంగా ఉన్నారన్నారు. మళ్ళీ మనం హ్యాట్రిక్ కొట్టాలని, అందుకు క్షేత్ర స్థాయిలో ప్రతి ఒక్కరూ పని చేయాలని, నేటి నుండి కచ్చితంగా 100 రోజులు ఉన్నాయని, మనం చేసిన అభివృద్ధి, సంక్షేమం వారికి తెలియ జేప్పాలని సూచించారు. ఖమ్మంలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు బాధ్యత మీదే అని, మంత్రిగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో మన బీఆర్ఎస్ అభ్యర్ధుల తరుపున ప్రచారం చేయాల్సి ఉందని, అది దృష్టిలో పెట్టుకుని నదుం కట్టాల న్నారు. కేవలం మనం చేసిన అభివృద్ధి చెప్పుకో వాల్సి న బాధ్యత మనపై ఉందన్నారు. ఇప్పటి వరకు మనం గర్వంగా తల ఎత్తకుని నడిచామని, భవిష్యత్‌లో



మళ్ళీ అదే విధంగా తిరగాలంటే బీఆర్ఎస్ పార్టీనే గెలిపించుకోవాలని అన్నారు. నాకు ఖమ్మం నియోజకవర్గం టికెట్ కేటాయించి నందుకు పార్టీ అధ్యక్షులు కేసీఆర్‌కి, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కి, మంత్రి హరీష్‌రావుకి కృతజ్ఞతలు, ధన్యా వాదాలు అని అన్నారు.

# బీజేపీ ప్రభాస్ యోజన కార్యక్రమం

అశ్వాపురం,ఆగస్టు22,(ప్రభాతవార్త): భారతీయ జనతా పార్టీ జాతీయ కమిటి ఆదేశాలమేరకు రాష్ట్రంలోవున్న 119నియోజక వర్గాలలో పార్టీ బలోపేతంకొరకు చేపడుతున్న ప్రభాస్ యోజన కార్యక్రమం మంగళవారం మండల కేంద్రంలోని ఎస్‌కేటీ ఫంక్షన్ హాల్‌లో నిర్వ హించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఒడిషా రాష్ట్ర ఎమ్మెల్యే డాక్టర్ ముఖేష్ మహాలింగ్ హాజరై కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు.బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని సూచించారు.రానున్న అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ ఓటర్లకు అందజేసే డబ్బులకు, మద్యానికి ఓటును అమ్ముకోకుండా నరేంద్రమోదీ నాయ కత్వంలో నీతివంతమైన పాలన అందించే బీజేపీని ఆదరించి నియోజకవర్గ అభివృద్ధికొరకు కమలం గుర్తుకు ఓటు వేయాలని అభ్య ర్థించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు తాటి పాము లు ఐలయ్య, రాష్ట్ర నాయ కులు అగ్రికల్చర్ రైస్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్



సభ్యులు ముస్కు శ్రీనివాసరెడ్డి, నియోజక వర్గ ఇంచార్జ్ పున్నం బిక్షపతి, నియోజకవర్గ విస్తారక్ కొండి ప్రభాకర్‌రావు,జిల్లా కార్యవర్గసభ్యులు సురకంటి లింగారెడ్డి,మండల కార్యదర్శి కోలా భాస్కర్, సోషల్‌మీడియా మండల కన్వీనర్ ఉమ్మా సుధాకర్‌రెడ్డి,ఉపాధ్యక్షులు బండ్ల నాగేశ్వ రరావు, కిసాన్‌మోర్చా మండల అధ్యక్షులు కొల్లు లింగారెడ్డి,మహిళామోర్చా మండల అధ్యక్షు రాలు సోమ కృష్ణకుమారి,బలభద్ర రామకృష్ణ, అల్వాల వెంకటేశ్వర్లు,గొల్లంకి రాజమౌళి,లేకం విజయ్, కోశయ్య,రాము,గొగ్గల బాబు,మడివి జోగయ్య, వెట్టి అడమ,ఊకె సత్యం,పూనెం సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన 48వ డివిజన్ నాయకులు

**-వారికి సాదరంగా స్వాగతం పలికిన నగర కాంగ్రెస్ అధ్యక్షులు జావేద్**



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: ఖమ్మం నగరంలోని 48వ డివిజన్ పరిధిలోని కొందరు బీఆర్ఎస్ నాయకులు మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జావేద్ కండువాలు కప్పి, కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. 48వ డివిజన్ ఇంచార్జి తవిడబోయిన రవీంద్ర, డివిజన్ అధ్యక్షులు బోజెడ్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో వారు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మేచిని రామకృష్ణ, షేక్ జహీర్, షేక్ నావిద్, షేక్ శంశుద్దీన్, సాయి ప్రసాద్, వార శివ తదితరులు ఉన్నారు. ఈ సంద ర్భంగా నాయకులు దుర్గ ప్రసాద్, జావద్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కేసీఆర్ పాలనను ప్రజలు తిరస్కరించ బోతున్నారని అన్నారు. కాంగ్రెస్‌కి ఈసారి రాష్ట్ర ప్రజలు అవకాశం ఇస్తారని, అందుకే అన్ని చోట్ల కాంగ్రెస్ పార్టీలోకి వివిధ పార్టీల నుంచి పెద్ద ఎత్తున చేరికలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పిట్టల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదానానికి విరాళం

భద్రాచలంకల్చరల్, (ప్రభాతవార్త): భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో ప్రతిరోజు సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తుల సౌకర్యార్థం నిర్వ హించే నిత్యాన్న దాన్న దాన పథకా నికి ఖమ్మం పట్ట ణానికి చెందిన కొర్ల కుంట కిషోర్



రూ.50,116ల విరాళాన్ని దేవస్థాన అధికారులకు అంద జేశారు. మంగళవారం శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన ఈయన దర్శనానంతరం ఈ విరాళాన్ని సమ ర్పించారు. ఈ సందర్భంగా అంతరా లయంలో ప్రత్యేక పూజల అనంతరం దేవస్థానం ఆవరణం లోని శ్రీలక్ష్మీ తాయారమ్మ వారి సన్నిధిలో వేద పండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు.

## మనోహరంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర





గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సే న ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## ఆయిల్‌ఫామ్‌ను సందర్శించిన నాబార్డు చీఫ్ జనరల్ మేనేజర్

దమ్మపేట ఏజెన్సీ, ఆగస్టు 22, (ప్రభాతవార్త):



మండలంలోని నాగుపల్లి, అప్పారావుపేట, మల్లారం, ముష్టిబండ,, దమ్మపేట తదితర గ్రామాలలో సాగులో ఉన్న ఆయిల్ ఫామ్ తోటలు, బిందుసేద్య పరికరాలు, అంతర్ పంటల సాగును నాబార్డు చీఫ్ జనరల్ మేనేజర్ చింతాల సుశీల మంగళవారం క్షేత్ర స్థాయిలో సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఫామాయిల్ సాగు రైతులతో మాట్లాడుతూ రైతులంతా పంట మార్పిడి చేసుకొని పెద్ద ఎత్తున ఆయిల్ ఫామ్ సాగు చేస్తూ ప్రభుత్వ నుండి వస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని మండలాల్లో ముఖ్యంగా అశ్వారావుపేట ప్రాంతంతో పాటు చర్ల, దుమ్ముగూడెం, గుండాల, ఆళ్లపల్లి, పినపాక,కరకగూడెం తదితర ప్రాంతాలలో ఆయిల్ ఫామ్ సాగు మొదల కావడం రైతుల యొక్క ఆర్థిక అభివృద్ధికి శుభ సూచికమన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాదు నాబార్డు అధికారి శ్వేత సింగ్, ఉమ్మడి ఖమ్మం జిల్లా నాబార్డు అ ధికారి సుజిత్, జిల్లా ఉద్యానవన శాఖ మరియు పట్టు పరిశ్రమశాఖ అధికారి మరియన్న, ఆయిల్ ఫెడ్ అధికారులు ఆకుల బాలకృష్ణ, కళ్యాణ్, ఆర్టీ కల్చర్ అధికారి కె. సందీప్, కార్యాలయ అధికారి విజయ్ కుమార్, ఫీల్డ్ అధికారులు సతీష్, ఈశ్వర్, భీమయ్య, నర్సి ంహారావు, సుబ్బారావు,ఫామాయిల్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రెండవ ఏఎన్ఎంల సమ్మెపై ప్రభుత్వం స్పందించాలి

భద్రాచలం క్రైం, (ప్రభాతవార్త): గత ఏడు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా రెండవ ఏఎన్ఎంలు చేస్తున్న సమ్మెపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని, రెండవ ఏఎన్ఎంల భద్రాచలం నియోజకవర్గ నాయకులు బాలనాగమ్మ, సారికలు అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఎన్నో సంవత్సరాల నుంచి నేషనల్ హెల్త్ మిషన్‌లో సేవలందిస్తున్న మాపై ప్రభుత్వం కనికరించి మా సమ్మెను విరమింపజేసేలాగా మా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని అన్నారు. మా సమ్మె వల్ల గ్రామాల్లో వైద్య సేవ నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రభుత్వం స్పందించి చర్చలకు పిలిచి మా సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమ్మెలో వీరభద్రమ్మ, సమ్మక్క, స్వరాజ్యలక్ష్మి, విజయలక్ష్మి, స్వాతి, పూర్ణ, పద్మ, ముత్తమ్మ, శ్యామల, భూలక్ష్మి, భద్రమ్మ, సరస్వతి, విజయ, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.